



# వార్త మిర్రర్

శుక్రవారం,
నవంబరు 18, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## మునుగోడు ఎఫెక్ట్.. స్పీడు పెంచిన కేసీఆర్

### మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు పరిశీలన.. అధికారులతో వరస సమీక్షలు

- D వైద్యం, రోడ్ల నిర్మాణంపై సుదీర్ఘ సమీక్ష D ఆపై సచివాలయ నిర్మాణ పనుల పరిశీలన
- D ఇంజనీర్లు విభిన్నంగా ఆలోచించాలి D సత్వర నిర్ణయాలతో పనులు చేపట్టాలి
- D రోడ్లను అద్దాల్లాగాఉంచే బాధ్యత మీదే.. మరింతమందిఇంజనీర్లనునియమించుకోండి
- D పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీలో సంస్కరణలు అమలుచేయాలి
- D జనవరి 18 నుంచి కంటివెలుగు మంత్రులు, అధికారులతో సమీక్షలో కేసీఆర్

గురువారం ఉదయం 11.30 గంటలు.. రోడ్లు భవనాల శాఖ అధికారులతో రెండున్నర గంటల పాటు సీఎం కేసీఆర్ సమావేశం. రహదారులు, భవనాల నిర్మాణాలకు సంబంధించి పనులను వేగిరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు. మధ్యాహ్నం 2.30 గంటలు.. వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో కేసీఆర్ సమీక్ష. వైద్య రంగంలో పలు అంశాల పురోగతిపై గంటన్నరకుపైగా చర్చ. ఆ శాఖకు చెందిన భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు హుకుం. సాయంత్రం 4.30 గంటలు.. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం వద్దకు కేసీఆర్ పయనం. పనులను పరిశీలించి.. అధికారులకు కీలక సూచనలు చేసిన సీఎం. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్, డిగ్రీ కాలేజీలు.. పాలిటెక్నిక్ కళాశాలల్లోని దాదాపు 11వేల మంది కాంట్రాక్టు సిబ్బంది, లెక్చరర్లను క్రమబద్ధీకరించే విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చర్చ జరిగింది. ఆ విషయంపై

- మిగతా 2వ పేజీలో

# మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు భారీ జనసందోహం

### భారీగా తరలివచ్చిన యువత

- చంద్రబాబు సీఎం అంటూ నినాదాలు
- పూలవర్షం కురిపించిన అభిమానులు
- ఎవర్ని వదిలిపెట్టను..వడ్డీతో సహా వడ్డిస్తా
- వైసిపి అవినీతి..దోపిడీ పాలన అంతమవ్వాలి
- అభివృద్ధి చేసే టీడీపీ జెండా మళ్ళీ ఎగరాలి
- 150 అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపుకొట్టారు



ఎమ్మిగనూరు

పట్టణంలో చంద్రబాబు రోడ్ షోకు జనం భారీగా తరలివచ్చారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఎమ్మిగనూరులో వీధులన్నీ జనసంద్రంగా మారిపోయాయి.ముందుగా ఎమ్మిగనూరు కు చేరుకున్న చంద్రబాబుకు టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు.చంద్రబాబు రోడ్ షో మార్గమంతా టిడిపి జెండాలు,హోర్డింగ్స్, ఫ్లెక్సీలతోనే కాదు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు,జనాలతో నిండిపోయింది.రోడ్ షోతో పాల్గొన్న చంద్రబాబుపై అభిమానులు పూలవర్షం కురిపించారు.ఇలా నియోజకవర్గ ప్రజలు చంద్రబాబుకు నీరాజనం పట్టారు.ఈ రోడ్ షోకు విశేష స్పందన రావడంతో స్థానిక పార్టీ నాయకుల్లో ఉత్సాహం నెలకుంది.రోడ్ షో అనంతరం సాయంత్రం తెరుబజార్ లో మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ రెడ్డి ఒక శని గ్రహంలా మారాడని,అన్నీ ఆపేశాడని, అభివృద్ధి నిలిపివేశాడని విమర్శించారు.ఒక పెళ్లి చేయాలంటే ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుంటాం,కానీ నాడు ముద్దలకు మోసపోయి ఓట్లు వేసి నష్టపోయాం అని పేర్కొన్నారు.తప్పు జరిగిపోయిందని ఇప్పుడు జనం బాధపడు తున్నారని చంద్రబాబు వెల్లడించారు. మూడున్నరేళ్లలో అభివృద్ధి ఆగిపోయిందని.. రౌడీయిజం పెరిగిపోయింది.. దోపిడీ,నేరాలు పెరిగిపో యాయి. చెత్తమీద పన్ను వేసే చెత్త ముఖ్యమంత్రిని ఏమనాలి..? మనం మరుగుదొడ్లు కట్టిస్తే వాటిపైనా పన్ను వేస్తోంది ఈ ప్రభుత్వం అని గుర్తుచేశారు.రాష్ట్రంలో ఇసుక దొరుకుతోందా?..ఈ ఊళ్లో ఇసుక కర్నాటక,హైదరాబాద్లో దొరుకుతుంది.ఇక్కడ ఎమ్మెల్యే ఉన్నారా..ఉంటే ఏం చేస్తున్నారు? సాయంత్రానికి డబ్బులు లెక్కపెట్టుకుంటున్నాడు. మద్యం మాఫియాతో జగన్ దోపిడీ చేస్తున్నారు.తయారీ ఆయనే, అమ్మకం ఆయనే అని తెలిపారు.అదేవిధంగా ఇసుక సొమ్ము,మద్యం సొమ్ము చాలడం లేదు..నకిలీ విత్తనాలతో పత్తిరైతులను నిండా ముంచారు.నాడు తప్పు చేస్తే తాట తీస్తాను అని భయం ఉంది కాబట్టి అక్రమాలకు అంతా భయపడ్డారు.కానీ నేడు ఎమ్మెల్యేలు అవినీతిలో భాగస్వాములు అవుతున్నారు. వైసీపీ నేతలు ఖనిజ సంపద దోచేస్తున్నారు..భూకబ్జాలు చేస్తున్నారు. చుక్కల భూమి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు.ఇలా చేసి ప్రజల ఆస్తులు కొట్టేస్తున్నారు.ప్రతి రోజు

- మిగతా 2వ పేజీలో

## మత్తు ఇవ్వకుండానే కు.ని. ఆపరేషన్లు!

### బిహార్‌లో 24 మంది మహిళలకు నిర్వహణ భరించలేని నొప్పితో బాధితుల ఆర్తనాదాలు

- F అయినా కనికరించని వైద్యులు, సిబ్బంది.. భయంతో ఏడుగురు మహిళల వెనుకడుగు
- F ఈ ఘటనపై విచారణకు మేజిస్ట్రేట్ ఆదేశాలు
- F ఆ వైద్యుల లైసెన్స్ రద్దు చేయాలన్న జాతీయ మహిళా కమిషన్.. సీఎసకు లేఖ
- F శరీరతత్వంతోనే మత్తు ఇచ్చినా తెలియలేదు: ఆరోగ్య కేంద్ర ఇన్‌చార్జి వివరణ



న్యూఢిల్లీ, నవంబరు 17: ఆ రెండు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, సిబ్బంది ఎంత నిర్దయులో కదా! కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకునేందుకు వచ్చిన 24 మంది మహిళలకు అనస్తీషియా ఇవ్వకుండానే ఆపరేషన్లు నిర్వహించారు. మత్తులోకి వెళ్లకపోవడంతో ఆ మహిళలంతా శస్త్రచికిత్స జరుగుతుండగానే భరించలేని నొప్పితో బిగ్గరగా రోధించారు... కేకలు వేశారు. అయినా వారిపై వైద్యులు గానీ, సహాయక సిబ్బంది గానీ కనికరం చూపలేదు. బాధితులను కదలకుండా గట్టిగా అదిమిపట్టి మరీ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ అమానవీయ ఘటన బిహార్‌లో జరిగితే.. ఒక ఆంగ్ల పత్రిక, మరో హిందీ పత్రిక వెలుగులోకి తెచ్చాయి. ఆ పత్రికల్లో వచ్చిన వివరాల ప్రకారం.. ఖజారియా జిల్లాలో ఓ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో అలౌలీ, ప్రార్థన అనే పేర్లతో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు ఈ ఆపరేషన్లు జరిపారు. శస్త్రచికిత్స జరుగుతుండగా బాధిత మహిళల ఆర్తనాదాలు విని.. మరో ఏడుగురు మహిళలు భయపడి.. కు.ని ఆపరేషన్ చేయించుకునేందుకు నిరాకరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు హిందీ పత్రిక పేర్కొంది. కాగా ప్రతి ట్యూబెక్టమీ ఆపరేషన్ కోసం రూ.2,100 చొప్పున సదరు స్వచ్ఛంద

- మిగతా 2వ పేజీలో



## ప్లాస్టిక్‌పై నిషేధమేదీ?

### మెదక్ జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా వినియోగం

### విచ్చలవిడిగా దర్శనమిస్తున్న ఫ్లెక్సీలు.. మంత్రి ఆదేశాలను పాటించని వైనం

### లోపించిన అధికారుల పర్యవేక్షణ!

మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 17: మానవాళి మనుగడకు పెనుప్రమాదంగా మారిన ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేదిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి. భవిష్యత్తు తరాలకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని హెచ్చరించాయి. దేశవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ (సింగిల్‌యూజ్) వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితమైన సర్క్యూలర్‌ను విడుదల చేశాయి. ఇక తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సైతం ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని మున్సిపల్ పరిధిలో పూర్తిగా నిషేదించాలని ప్రకటించారు. పార్టీల పరంగా వెలిసే ఫ్లెక్సీలపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని కూడా ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు సైతం వార్డులలో పర్యటిస్తూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. కొన్నిరోజుల వరకు బాగానే ఉన్నా ఆ తర్వాత షరామాములుగా మారింది. అడపాదడపా దుకాణాల్లో దాడులు జరిపి జరిమానాలు వేసి చేతులు దులుపుకోవడంతో ప్లాస్టిక్ నియంత్రణకు కళ్లెం

- మిగతా 2వ పేజీలో



## రాజీవ్ హంతకుల విడుదలపై పునరాలోచించండి

### సుప్రీం కోర్టులో కేంద్రం రివ్యూ పిటిషన్

న్యూఢిల్లీ, నవంబరు 17: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో దోషులను సుప్రీంకోర్టు విడుదల చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని కేంద్రం పేర్కొంది. ఈ కేసులో పూర్తి స్థాయిలో విచారణ జరపకుండానే అత్యున్నత న్యాయస్థానం తీర్పును వెలువరించిందని స్పష్టం చేసింది. తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో గురువారం రివ్యూ పిటిషన్ దాఖలుచేసింది. 1991లో జరిగిన రాజీవ్ గాంధీ హత్య కేసులో ఆరుగురు దోషులను విడుదల చేయాలని సుప్రీం ధర్మాసనం గతవారం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. దోషులు 30 ఏళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించారని, ఈ కాలంలో వారు సత్ప్రవర్తనతో మెలిగారని తీర్పు సందర్భంగా కోర్టు పేర్కొంది. కాగా... సుప్రీం తీర్పును కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. మాజీ ప్రధాని హత్యకు పాల్పడిన దోషులను విడుదల చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించింది. తాజాగా కేంద్రం కూడా కోర్టు తీర్పుపై స్పందించింది. ఇలాంటి సున్నితమైన కేసు విషయంలో కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలకు, సూచనలకు చాలా ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా కూడా



# మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు భారీ జనసందోహం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు తమ భూములు ఉన్నాయో పోయాయో చూసుకోవాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు.పవన్ కళ్యాన్ విశాఖపట్నం పోతే అక్కడా ఇబ్బంది పెట్టారు.గుంటూరు జిల్లా ఇప్పటంలో 120 అడుగుల రోడ్డు వేస్తారా? బస్సు రాని ఊరికి 120 అడుగుల రోడ్డు వేస్తారట,రేపు మేము కూడా వైఎస్ఆర్సిపినేతల ఇళ్లపై రోడ్లు వెయ్యలేమా..ఫ్లైవోవర్ లు కట్టలేమా అని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.తెలుగుదేశం బీసీల పార్టీ వారికి నేను అండగా ఉంటా. వాల్మీకి,కురబ,వడ్డెర,కమ్మరి,కుమ్మరి సహా అన్ని కులాలను ప్రభుత్వంలోకి వచ్చాక ఆదుకుంటాను.యవతకు జగన్ ఇచ్చిన ఉద్యోగాలు మటన్ కొట్లో ఉద్యోగం,వాలంటీర్ ఉద్యోగం..కానీ నేను రైతుల పిల్లలు,కూలీల పిల్లలు కూడా ఐటీ ఉద్యోగాలు చేసే పరిస్థితి కల్పించాను.యువత ఉద్యోగాలు అడిగితే గంజాయి ఇస్తున్నారు.సమాజాన్ని జగన్ రెడ్డి చెడగొడుతున్నాడు.సంక్షేమం నిలిపివేస్తాను అని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.నేను సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తాను. బుద్ధి ఉన్న సిఎం ఎవరైనా కలెక్టరేట్ లు, ప్రభుత్వ భవనాలు తాకట్టు పెడతారా..? నా అనుభవం ఉన్నంత లేదు ఈ ముఖ్యమంత్రి వయసు,నేను వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎంఎ చేశాను.మరి జగన్ ఎక్కడ చదువుకున్నాడు? అంటూ చంద్రబాబు నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రామదాసు గౌడ్,కొండయ్య చౌదరి,దయాసాగర్,రంగస్వామి గౌడ్,రామకృష్ణ నాయుడు,మధు,మైనార్టీ నాయకులు కె.ఎం.డి ఫరూక్,నవాజ్,గౌస్,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎఫెక్ట్.. స్పీడు పెంచిన కేసీఆర్


(మొదటి పేజీ తరువాయి)

ఆయన సీరియస్‌గా దృష్టి పెట్టారని రెండు రోజుల క్రితం వార్తలు కూడా వచ్చాయి.. ఇలా పరిపాలనకు సంబంధించిన అనేక అంశాలపై ఇటీవల సీఎం కేసీఆర్ చాలా వేగంగా స్పందిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాదే సమయం ఉన్నందున ఆయన పాలనపై మరింత దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు, మునుగోడు తెచ్చిన ముప్పుతోనే ముఖ్యమంత్రి అప్రమత్తమయ్యారన్న విశ్లేషణలూ ఉన్నాయి. నిజానికి మునుగోడు ఉప ఎన్నిక అధికార టీఆర్ఎస్‌కు చెమటలు పట్టించింది. అంగ, అర్థ బలాన్ని వినియోగించినా.. ఆశించిన మేర మెజారిటీ రాలేదు. అత్తెసరు మెజారిటీతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పైగా ప్రధాన ప్రత్యర్థిగా భావించిన బీజేపీకి ఓటింగ్ శాతం అనూహ్యంగా పెరిగింది. రానున్న రోజుల్లో ఈ ప్రభావం ఇతర నియోజకవర్గాలపైన ఉంటుందా..? అన్న చర్చ జరుగుతోంది. అంతేకాదు.. అసెంబ్లీ ఎన్నికలూ సమీపిస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ ప్రకటించినప్పటికీ.. దానికి ఇంకా ఏడాదే మిగిలి ఉంది. అందుకే ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కేసీఆర్ స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది. గురువారం ఒక్క రోజే వైద్య ఆరోగ్యం, రోడ్ల నిర్మాణంపై సమీక్షలు నిర్వహించారు. జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, అందుకు సంసిద్ధులు కావాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంపైనా పలు ఆదేశాలు జారీ చేశారు. ఇదే రోజు సచివాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఇలా ఒకే రోజు రెండు సమీక్షలు, సచివాలయ సందర్శన చేపట్టడంతో సీఎం మరింత క్రియాశీలం అయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో స్పీడు పెంచకపోతే సమస్య మరింత పెద్దదవుతుందన్న కారణంతోనే యాక్టివ్ అయినట్లు చెబుతున్నారు. ప్రభుత్వ పాలన పడకేసిందని, సీఎం, మంత్రులు పొద్దస్తమానం రాజకీయాల గురించి మాట్లాడుతున్నారంటూ విపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రజల బాధలు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నాయి. అందుకే ముఖ్యమంత్రి పాలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అటు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరును పరిశీలిస్తూనే.. ఇటు పాలనను మరింత మెరుగుపరచాలని యోచిస్తున్నట్లు అర్థమవుతోంది.

## మత్తు ఇవ్వకుండానే కు.ని. ఆపరేషన్లు!

(మొదటి పేజీ తరువాయి)

సంస్థకు ముట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుల లైసెన్సులు రద్దు చేయాలని.. ఇందులో ప్రమేయం ఉన్న స్వచ్ఛంద సంస్థ, ఇతర సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె, ఆ రాష్ట్ర సీఎసకు లేఖ రాశారు. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఆపరేషన్ల ఘటనపై ఖజారియా జిల్లా మెజిస్ట్రేట్ అలోక్ రంజన్ ఘోష్ స్పందించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై అలౌలీ హెల్త్ సెంటర్ ఇన్‌చార్జి మనీశ్ కుమార్ స్పందించారు. ఈ ఆపరేషన్ల నిర్వహణ వెనుక 'గ్లోబల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్' అనే స్వచ్ఛంద సంస్థ ఉన్నదని, బాధితుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు ఆ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై 'ప్రార్థన హెల్త్ సెంటర్' ఇన్‌చార్జి డాక్టర్ రాజీవ్ రంజన్ స్పందించారు. సదరు మహిళలకు వైద్యులు అనస్థీషియా ఇచ్చారని, శరీరతత్వం కారణంగా వారికి మత్తుమందు ఇచ్చినట్లుగా అనిపించలేదని పేర్కొన్నారు.



# ఈడీ ముందుకు పూరి, చార్మి!

**లైగర్ సినిమాలో పెట్టుబడులపై ప్రశ్నలు**

**పది గంటల పాటు సాగిన విచారణ**

**కవిత పెట్టుబడులపై ఈడీకి జడ్సన్ ఫిర్యాదు**

**దాని ఆధారంగానే లైగర్ టీమ్‌పై దర్యాప్తు**

హీరో విజయ్ దేవరకొండ నటించిన లైగర్ సినిమా పెట్టుబడులకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారుల ఎదుట దర్శకుడు పూరీ జగన్నాథ్, నిర్మాత చార్మీ కౌర్ విచారణకు హాజరయ్యారు. లైగర్ సినిమాలో ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత పెట్టుబడులు పెట్టారని, ఆమెకు చెందిన సొమ్ము పెద్ద మొత్తంలో విదేశాల నుంచి లైగర్ నిర్మాతలకు అందిందని కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈడీ పూరీ, చార్మీలకు నోటీసులు ఇచ్చి గురువారం విచారణకు పిలిచింది. విదేశాల నుంచి నిబంధనలకు విరుద్ధంగా పెట్టుబడులు వచ్చాయన్న ఆరోపణలపై మనీ లాండరింగ్ కోణంలో ఈడీ విచారిస్తోంది. వారిద్దరూ అవసరమైన పత్రాలు వెంట తీసుకుని గురువారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 10 గంటలకు పైగా వారిద్దర్నీ వేర్వేరుగా ఈడీ అధికారులు విచారించారు. లైగర్ చిత్రంలో ఎవరెవరు పెట్టుబడులు పెట్టారు? నిధుల సమీకరణ ఎలా జరిగింది? చిత్ర నిర్మాణం ఖర్చులు, వచ్చిన ఆదాయం,పంపకాలకు సంబంధించి ఆరా తీసినట్లు తెలిసింది. అవసరమైతే మరోసారి విచారణకు



హాజరు కావాల్సి ఉంటుందని చెప్పి పంపించారు.

### కవిత పెట్టుబడులు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సినిమాల్లో తన నల్లధనాన్ని పెట్టుబడులుగా పెడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు బక్క జడ్సన్ గత సెప్టెంబరులో ఈడీకి ఫిర్యాదు చేశారు. లైగర్ సినిమాలో కవిత పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టారని, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మై హోం గ్రూప్ విజయ్ దేవరకొండతో జనగణమన సినిమా తీసేందుకు సన్నాహాలు చేస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కవిత పలు విద్యా సంస్థల్లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారన్నారు. డ్రగ్స్ కేసులో దర్శకుడు పూరీ జగన్నాథ్, చార్మీతోపాటు సినీ రంగానికి చెందిన మరికొంత మంది ప్రముఖుల్ని ఈడీ విచారించిందని జడ్సన్ ప్రస్తావించారు. సినీ ప్రముఖులపై రంగారెడ్డి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని, ఈ కేసు ద్వారా తెలుగు సినీ పరిశ్రమపై సీఎం కుటుంబం పట్టు సాధించిందని వ్యాఖ్యానించారు. లైగర్ సినిమా పెట్టుబడులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

### 'జనగణమన' డబ్బులు ఎక్కడివి?

'జనగణమన'ను పూరి జగన్నాథ్ కలల చిత్రంగా చెబుతారు. ఈ సినిమాని విజయ్ దేవరకొండతో మొదలెట్టారు. 2023 ఆగస్టు 3న విడుదల చేస్తామని ప్రకటించారు కూడా. ఈ చిత్రానికి ఛార్మి, పూరి, వంశీ పైడిపల్లి నిర్మాతలు. మై హోమ్ గ్రూప్స్ సంస్థ కూడా పరోక్షంగా ఈ సినిమాపై పెట్టుబడి పెట్టిందని తెలుస్తోంది. 'లైగర్' లావాదేవీలకు సంబంధించిన లెక్కలు తేల్చడానికి ఈడీ అధికారులు పూరి, ఛార్మిలను పిలిచినపుడు 'జనగణమన'కు పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయి? అనే సంగతి కూడా ఆరా తీసినట్టు తెలుస్తోంది. 'లైగర్' ఊహించని విధంగా పరాజయం పాలవ్వడంతో 'జనగణమన' ఆగిపోయింది. చిత్ర నటీనటులకు, సాంకేతిక నిపుణులకూ అప్పట్లోనే భారీ అడ్వాన్సులు ముట్టినట్టు తెలుస్తోంది. ఆ విషయాలే ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం

# 40 వేలు ఇచ్చుకో.. ఆయుధ లైసెన్స్ తీసుకో

**హైదరాబాద్ అడ్డాగా నకిలీ ఆయుధ లైసెన్సుల దందా**

**జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ కలెక్టర్ సంతకం ఫోర్జరీ**

**ఫేక్ పత్రాలతో లైసెన్సులు**

**పలునగరాల్లో ఆయుధాల కొనుగోళ్లు**

**టాస్క్‌ఫోర్స్ అదుపులో ఒకరు**



స్వస్థలం బిహార్..! ఆయుధ లైసెన్స్ కశ్మీర్‌లో..! తుపాకీ కొనుగోలు పుణెలో..! పనిచేసేది హైదరాబాద్‌లో..! ఇదీ.. హైదరాబాద్ కేంద్రంగా నకిలీ ఆయుధ లైసెన్సుల ముఠా తీరు..! నకిలీ వెపన్ లైసెన్సులు తయారు చేస్తూ.. వాటిని అంగట్లో ఒక్కోదానికి రూ. 40 వేల వెలకట్టి విక్రయిస్తున్న ఘరానా ముఠా ఆటను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కట్టించారు. ఈ ముఠాకు చెందిన ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి.. 34 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నుంచి నకిలీ ఆయుధ లైసెన్సులు తీసుకున్నవారు పలు రాష్ట్రాల్లో సెక్యూరిటీగార్డులుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వివరాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని వేర్పాటువాదుల ప్రాబల్యం ఉన్న జిల్లాల్లో పౌరులకు తమ భద్రత కోసం సులభంగా ఆయుధ లైసెన్సులు జారీ చేస్తుంటారు. పోలీసులు కాకుండా.. జిల్లా కలెక్టర్‌కు ఆయుధ లైసెన్స్ జారీ చేసే అధికారం ఉంటుంది. ఇలా జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాకు చెందిన అల్తాఫ్ హుస్సేన్ అనే వ్యక్తి 2013లో నగరానికి వచ్చి, గ్రేస్ మేనేజ్‌మెంట్ సెక్యూరిటీ సర్వీసెసలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవాడు. అల్తాఫకు రాజౌరీ కలెక్టర్ నుంచి జారీ అయిన ఆయుధ లైసెన్స్ ఉంది. దాని సాయంతో ఓ తుపాకీని కొనుగోలు చేశాడు. అతనికి ఆయుధ లైసెన్స్ ఉండడంతో వెస్ట్ మారేడ్‌పల్లిలోని సిస్ క్యాష్ సర్వీసలో గన్‌మన్‌గా బాధ్యతలు అప్పగించారు.

సాధారణంగా సెక్యూరిటీ గార్డుల జీతం రూ. 12 వేల నుంచి రూ. 20 వేల వరకు ఉంటుంది. అదే తుపాకీ లైసెన్స్ ఉంటే.. రూ. 40 వేల నుంచి రూ. 60 వేల దాకా వేతనం లభిస్తుంది. నకిలీ ఆయుధ లైసెన్సు జారీ ప్రక్రియను క్షుణ్ణంగా తెలుసుకున్న అల్తాఫ్.. సికింద్రాబాద్‌కు చెందిన స్టాంప్ విక్రయదారుడు హఫీజుద్దీన్, మరో ఐదుగురితో కలిసి నకిలీ ఆయుధ లైసెన్సుల జారీ ముఠాను ఏర్పాటు చేశాడు. ఆయుధ లైసెన్సు నకలు పుస్తకాల తయారీ, రాజౌరీ కలెక్టర్ స్టాంపు, రాజౌరీ పోలీసస్టేషన్ ఎస్‌హెచ్‌వో స్టాంపు, ఫోర్జరీ సంతకాల బాధ్యతను హఫీజుద్దీన్ చేపట్టేవాడు. వీరంతా.. జమ్మూకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన యువతను ఉద్యోగాల పేరిట నగరానికి రప్పించి, వారి వద్ద నుంచి రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు తీసుకుని, 'ఆల్ ఇండియా పర్మిట్' ముద్రతో నకిలీ ఆయుధ లైసెన్సులు ఇచ్చేవాడు. అలా లైసెన్సులు తీసుకున్న యువకులు.. వేర్వేరు రాష్ట్రాల్లో ఆయుధాలను కొనుగోలు చేసి, హైదరాబాద్‌తోపాటు.. వేర్వేరు నగరాల్లోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు, ఆభరణాల దుకాణాలు.. ఇలా పలు ప్రాంతాల్లో సెక్యూరిటీగార్డులుగా, ప్రముఖుల వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. ఈ వ్యవహారంలో గ్రేస్ మేనేజ్‌మెంట్ సెక్యూరిటీ సర్వీసెస్ రీజనల్ మేనేజర్ వెంకట కొండారెడ్డి, వెస్ట్‌మారేడ్ పల్లిలోని జిరాక్స్ దుకాణం యజమాని ఐ.శ్రీనివాస్ పాత్ర కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరు ఇప్పటి వరకు చాలా మందికి ఏషియన్ సెక్యూరిటీ సర్వీసెస్, నందమూరి సెక్యూరిటీ సర్వీసెస్, గ్రేస్ మేనేజ్‌మెంట్ సెక్యూరిటీ సర్వీసెసలలో వారికి అవకాశం కల్పించారు.

### ఉగ్రకోణంపై అప్రమత్తం!

ప్రధాన నిందితుడు అల్తాఫ్ జమ్మూకశ్మీర్‌కు చెందినవాడు కావడంతో.. గతంలో ఉగ్రవాద మూకలకు ఇలా ఆయుధ లైసెన్సులు ఇచ్చాడా? అనే కోణంపైనా పోలీసులు దృష్టిసారించారు. నిందితుడిని కస్టడీలోకి తీసుకుని, విచారించే అవకాశాలున్నాయి.

### గుట్టు రట్టయిందిలా..!

ఇటీవల ఓ సెక్యూరిటీగార్డు తన తుపాకీని అడ్డదిడ్డంగా పట్టుకుని, రోడ్డుపై నడుస్తుండగా.. పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ ఒకరికి అనుమానం వచ్చి అదుపులోకి తీసుకున్నారు. వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా, డీసీపీ రాధాకిషన్‌రావు అతణ్ని ప్రశ్నించారు. ఆ సెక్యూరిటీ గార్డు స్వస్థలం బిహార్ కాగా.. ఆయుధ లైసెన్సు జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీలో జారీ అయినట్లు ఉంది. డబుల్ బోర్ గన్‌ను పుణెలో కొనుగోలు చేశాడు. ఎక్కడా లింకు దొరక్కపోవడంతో.. ఆ లైసెన్స్‌పై ఆరా తీసేందుకు జమ్మూకశ్మీర్ పోలీసులను సంప్రదించారు. అది నకిలీది అని తేలడంతో.. తీగలాగారు. ఈలోగా పంజాగుట్టలో సాయి వెంకట్‌రెడ్డి అనే ఓ సెక్యూరిటీగార్డు తాగిన మత్తులో పోలీసుల పైకి తుపాకీ ఎక్కుపెట్టిన కేసు నమోదైంది. అతను తెలుగువాడే అయినా.. తుపాకీ లైసెన్సు జారీ అయ్యింది రాజౌరి నుంచి అని తేలింది. వీరిని విచారించగా.. అల్తాఫ్ ముఠా గుట్టు రట్టయింది. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి 34 తుపాకులు, 140 రౌండ్ల తూటాలు, 34 నకిలీ ఆయుధ లైసెన్సుల పుస్తకాలు, 29 ఖాళీ లైసెన్సు పుస్తకాలు, 6 రబ్బర్ స్టాంపులు, ఎన్వోసీ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఫోర్జరీ, చీటింగ్, నకిలీ స్టాంపుల తయారీ సెక్షన్లతోపాటు.. ఆయుధ చట్టం కింద కేసు నమోదు చేశారు. సెక్యూరిటీ సంస్థల్లో రాజౌరీ నుంచి ఆయుధ లైసెన్స్‌తో పనిచేస్తున్న వారిని గుర్తించేందుకు పోలీసులు జల్లెడపడుతున్నారు.

ఆయుధ లైసెన్సుకు దరఖాస్తు చేసుకోండి: సీవీ ఆనంద్

ఇలాంటి మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ సెక్యూరిటీ సంస్థలను హెచ్చరించారు. ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థల నియంత్రణ చట్టం(పిసారా)కు లోబడి పనిచేయాలని సూచించారు. ఆయుధాలున్న గార్డులను నియమించుకోవడం కంటే.. ఆ అవసరం ఉన్న ఏజెన్సీలు నేరుగా ఆయుధ లైసెన్స్ కోసం తమకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ విషయంపై ఇతర పోలీసు కమిషనరేట్లు, జిల్లాల ఎస్పీలకు సమాచారం అందించి, లైసెన్సుల జారీలో వెసులుబాటు కల్పిస్తామని పేర్కొన్నారు.

# బ్యాక్టీరియా లొంగడం లేదు

**విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ వినియోగమే కారణం**

## 'అపోలో' చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి

కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్, శిలీంధ్రాలు ప్రస్తుతం మనం వినియోగిస్తున్న యాంటీబయాటిక్ ఔషధాలను తట్టుకునేలా మారుతున్నాయని, మానవాళి ఎదుర్కొంటున్న పెద్ద ముప్పుల్లో ఇది కూడా ఒకటని అపోలో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి అన్నారు. దీనికి ప్రధాన కారణం నియంత్రణ లేకుండా యాంటీబయాటిక్స్ వినియోగించడమేనని, ఈ విషయంలో వైద్య సిబ్బందికి మరింత అవగాహన అవసరమని చెప్పారు. గురువారం ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా అపోలో ఆస్పత్రుల్లో యాంటీమైక్రోబయల్ స్టివార్డ్‌షిపను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కరోనా వంటి సమస్యలు వచ్చినపుడు ప్రపంచంలోని నిపుణులందరూ కలిసి పరిష్కారాలు కనుగొన్నారని, వైద్య రంగంలో కలిసి పనిచేస్తే యాంటీబయాటిక్స్ వినియోగంపై హేతుబద్ధ విధానాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్తగా టీబీ బారినపడుతున్న వారిలో 4%, ఇప్పటికే టీబీతో బాధపడుతున్న వారిలో 20% మందిపై యాంటీబయాటిక్ ఔషధాలు పనిచేయడం లేదని చెప్పారు. అపోలో గ్రూప్ మెడికల్ డైరెక్టర్ అనుపమ్ సిబల్ మాట్లాడుతూ.. డాక్టర్ల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వినియోగించవద్దని చెప్పారు. వైద్యులు సూచించినప్పుడు యాంటీబయాటిక్స్ కోర్సును మధ్యలో మానివేయకుండా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ రోహిణీ శ్రీధర్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న అపోలో గ్రూపు ఆస్పత్రులకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై నిషేధమేదీ?

(మొదటి పేజీ తరువాయి)

వేయలేకపోతున్నారు. మెదక్ జిల్లాలో యథేచ్ఛగా కవర్లను విక్రయిస్తుండడంతో చిరు వ్యాపారులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. సరుకులు, పళ్లు, టిఫిన్లను అందులోనే ప్యాక్ చేసి ప్రజలకు అందిస్తున్నారు. డంపింగ్‌యార్డులో పరిశీలిస్తే ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని ప్రధాన రహదారుల్లో పలురాజకీయ పార్టీల, వ్యాపార ప్రకటనల ఫ్లెక్సీలు విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి. పట్టణానికి రాష్ట్రస్థాయి నాయకులు వస్తున్నారంటే రోడ్ల వెంట ఫ్లెక్సీలతో నింపేస్తున్నారు. రాజకీయనేతలకు సంబంధించిన వ్యవహారం కావడంతో అధికారులు కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన మున్సిపల్ అధికారులు ప్రకటనలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో నిత్యపర్యవేక్షణ చేస్తే తప్ప నియంత్రణ చేయలేమనికిందిస్థాయి సిబ్బంది పేర్కొంటున్నారు.



## గిరిజన కుటుంబానికి 10.000 రూపాయలు ఆర్థిక సాయం

### ఐక్యత ఫౌండే షన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండ నిరుపేద గిరిజన కుటుంబానికి చేందిన బాషా తీవ్ర అనారోగ్యానికి గురై దురదృష్టవాషత్తు తన కాలును కోల్పోవడం జరిగింది కాలు కోల్పోయిన బాషా కుటుంబానికి గురువారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బాధితుని పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాకూర్చిన 10,000 రూపాయలను ఆయన తరుపున ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ అందించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు కష్టంచేసి ఆకుటుంబానికి పెద్ద దిక్కు ఉండాల్సిన వ్యక్తి అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరమని బాధిత కుటుంబనికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తండా వాసులు చందర్, శక్రు, జైపాల్ రాహుల్ నాయక్ తొ పాటు తదితరులు ఉన్నారు



## రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలోకీ భారీ చేరికలు

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం గొల్లోని పల్లి గ్రామనికి చెందిన యువజన సంఘాల నాయకులు భారీ సంఖ్యలో టి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకీ ఆహ్వానించిన తెరాస పార్టీ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



## సాయిబాబా ఆలయంలో హారతి పూజా, ఉచిత అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎన్టీఆర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అనంతరం జయశంకర్ కాలనీ వాస్తవాలు వెంకటరమణ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వాసుదేవరావు, ప్రదీప్ రెడ్డి, ఐలయ్యగౌడ్, రాములుగౌడ్, సిహెచ్ భాస్కర్, అగ్రవాసు, సంగమేష్, దేవేందర్, కటికరవి, సాయిగౌడ్, సతీష్, రాజ్యలక్ష్మి, స్వప్న, వరలక్ష్మి, పద్మ, రేణుక, సురేఖ, లక్ష్మి, కళమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ఉరుకొండ మండల పరిధిలో 11 మందికి 6.50 లక్షల చెక్కుల పంపిణీ

ఉర్కొండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఉరుకొండ మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం రిలీఫ్ ఫండ్) నుండి మంజూరైన రూ.6.50 లక్షల విలువైన చెక్కులను మండల టిఆర్ఎస్ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కూడా సీఎంఆర్ఎఫ్ పథకం ఉన్నప్పటికి పేదలకు పెద్దగా ఒరిగింది ఏమి లేదన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం ఆర్థిక స్థోమత లేక దవాఖానలో చేరిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధితో అండగా ఉంటున్నారాని అన్నారు ప్రజలు సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు



## ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన టీఆర్ఎస్ యువ నాయకులు గిరిధర్ గౌడ్, మహేష్‌గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : టీఆర్ఎస్ పార్టీకి చెందిన 128 డివిజన్ టీఆర్ఎస్ నాయకులు గిరిధర్ గౌడ్, 132 డివిజన్ టీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్ బీజేపి నేత ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు, వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు.

## జానపద నృత్యపోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలకు అభినందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 17 : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సమగ్ర శిక్ష మరియు ఎన్.సి.ఈ.ఆర్.టి సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ జిల్లా స్థాయి జానపద నృత్యపోటీలలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా పాఠశాల వారు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై విజయం సాధించిన విద్యార్థినిలను అభినందించడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ స్కూల్ యాజమాన్యం వారికి పదివేల రూపాయలు మరియు విజయం సాధించిన ప్రతి విద్యార్థినికి తలో వెయ్యి రూపాయలు బహుమతిగా అందించడం జరిగింది, కార్పొరేటర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నృత్య పోటీలలో మన డివిజన్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు ప్రథమ స్థానం రావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు, అలాగే డిసెంబర్లో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని కోరారు, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కె.రాధాపద్మజా, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, జగదీష్, మౌలానా, మహేష్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ప్రీతీ, రేణుక, సురేఖ, లక్ష్మీ, అధ్యపకబృందం కావలి అనంతయ్య, కృష్ణ మోహన్ రావు, ప్రేమ్ కుమార్, సుజాత, రాములు, గోవింద్, కిరణ్మయి, రామచందర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాకర్‌రావు సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే డా సంజయ్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 17 : రత్నాకర్ రావు సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ పద్మనాయక వెలమ సంక్షేమ మంటపం లో గురువారం రోజున మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ రత్నాకర్ రావు తో చిన్న నాటి నుండి సన్నిహిత సంబంధం ఉన్నదని అన్నారు. రాజకీయ నాయకునిగా,వ్యక్తి గా చాలా గొప్ప వ్యక్తి అని అన్నారు.రత్నాకర్ రావు అడుగు జాడలలో పని చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. నేడు వారి విగ్రహన్ని ఏర్పాటు చేయటం చాలా అభి నందనీయం అని అన్నారు.యువత రత్నాకర్ రావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణ రావు,నర్సింగా రావు, కేడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్ రావు,మాజీ అధ్యక్షులు రాజేశ్వర రావు, పురుషోత్తం రావు, వెలమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,వెలమ కుల సంఘ సభ్యులు,కార్యవర్గ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా భవన నిర్మాణాని పరిశీలించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్ తో చరవానిలో మాట్లాడి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పటం జరిగినది ఈ కార్యక్రమంలో టిఅర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి జెడ్పీటిసి దశరథ్ నాయక్ పి ఎ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ఏ ఏం సి చైర్మన్ గిరి యాదవ్ పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ సత్యం డైరెక్టర్లు లయక్ అలీ వెంకటేష్ రైతు అధ్యక్షులు వీరయ్య జిల్లా రైతు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి ఉప సర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు గ్రామ రైతు అధ్యక్షులు నర్సింహ సర్పంచులు కృష్ణయ్య యాదయ్య మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ ఎంపిటిసిలు గోపాల్ లచ్చిరాం నాయక్ రమేష్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్వాలిఫై అయిన విద్యార్థులకు షూ టీషర్ట్ మెట్రియల్ అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో మాజీ ఆర్మీ ఉద్యోగి మట్ట చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ పోందుతున్న 40 మంది యువకులు పోలీస్ ఈవెంట్ కు అర్హత సాధించారు అభ్యర్థులు పోలీస్ ప్రిలిమ్స్ లొ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతోనే ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన షూస్ ట్రాక్స మెటీరియల్ ను గురువారం ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అభ్యర్థులకు అందించారు పోలీస్ ఉద్యోగాలు సాధించి శాంతి భద్రతల పర్యవేక్షణ సమాజ శ్రేయస్సుకోసం అర్నిశలు కృషి చేయాలని పోలీస్ ప్రిలిమ్స్ అభ్యర్థులకు వర ప్రసాద్ రెడ్డి సూచించారు చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కి అభ్యర్తులు ప్రత్యేక మైన కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

## రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లించని మిల్లర్లు

### ధాన్యం తూకంలో మోసం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంతానికి కేంద్రమేనా మిర్యాలగూడ పట్టణము మరియు పరిసర ప్రాంతాలలో ఆసియా ఖండంలోనే ద్వితీయ స్థానంలో ఫార్ బాయిల్డ్ అత్యాధునిక రైస్ మిల్లులను నెలకొల్పారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు సన్నరకం ధాన్యమైన చీంట్లు, జైశ్రీరామ్, జై ఎస్ ఆర్(101) రకాల వరి ధాన్యాన్ని పండించారు. సాగర్ ఎడమ కాలువ కింద 11 లక్షల ఎకరాలకు పైగా వరి నాటు వేయగా 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగబడి అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనాలు వేశారు. కానీ రైతులు ధాన్యాన్ని ఎక్కువ స్థాయిలో నిలువ చేసుకునే వసతి లేకపోవడంతో వరి కోత మిషన్ల కోసిన ధాన్యాన్ని కిరాయి ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులకు తరలి స్తున్నారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఇప్పటివరకు 20% పొలాల్లో వరి కోత పనులు జరిగాయి ఇంకా 80% పొలాల్లో వరి కోతలు ఇంకా వారంలో పూర్తి అయితే భారీ స్థాయిలో ధాన్యం రైస్ మిల్లులకు చేరుకుంటుందని రైస్ మిల్లర్లు ధాన్యం ధరను అమాంతంగా తగ్గించి కొనుగోలు చేస్తే తాము పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైస్ మిల్లులపై ప్రభుత్వ అధికారుల ఆజమాయిషి లేకపోవడం తో రైస్ మిల్లుల యజమానాలు తమకు ఇష్టం వచ్చిన ధర చెల్లించడమే కాక, గట్టిగా నిలదీసిన వారికి ధర పెంచుతూ వే బ్రిడ్జి యాజమాన్యాలు తూకంలో కూడా ట్రాక్టర్ లోడుకు ధాన్యానికి 6-10క్వింటాళ్ల తక్కువ చూపుతూ, మిల్లుల యాజమాన్యాలకు వంత పాడుతూ రైతులను మోసం చేస్తున్నారు. హమాలీ ఖర్చు గుమస్తా ఖర్చులు కూడా రైతుకు చెల్లించే బిల్లులో కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులను పెడుతున్నారు. సన్నగా ధాన్యం మిల్లింగ్ చేస్తే క్వింటాలకు 75 కేజీలకు పైగా బియ్యం రావడం, నూనె శాతం కూడా ఎక్కువ ఉండటంతో క్విం టాలు బియ్యానికి 5000 వేలకు మార్కెట్లో దొరుకు తుండగా ధాన్యానికి మాత్రం 1800- 1900 రూపాయ లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వాతా వరణ పరిస్థితులు అనుకూలించడంతో ధాన్యం దిగుబడి అధికంగా వచ్చింది. ఇదే అవకాశం గా భావించిన రైస్ మిల్లుల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి పది రోజుల క్రితము 2400 రూపాయల ధర చెల్లించిన మిల్లు యాజమాన్యాలు మంగళవారం నాటికి క్వింటాల్కు 1900 రూపాయలను చెల్లిస్తూ ఇదేమని ప్రశ్నించిన రైతులను ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉన్నదని, వడ్లు నాణ్యం గా లేవని కొర్రీలు పెడుతూ ధాన్యం ధరను తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. రైతులు తిరగబడే పరిస్థితి వస్తుందని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని రైతు సంఘం నాయకులు తెలియజేశారు.



## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తండ్రి దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూర్ మండలం పారుపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్ ఉప్పు కృష్ణ



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకగా కలిసిన జిల్లా పరిధిలోని ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని జిల్లా పరిధిలోని ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## స్టేషన్ ఘన్పూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు టైలు బెల్టులు అందించిన ఇల్లందుల రాజనారాయణ ( ఈ ఎల్ నరేష్ )

స్టేషన్ ఘన్పూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : గురువారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో స్కూల్ విద్యార్థులకు ఇల్లందుల రాజనారాయణ ( ఈ ఎల్ . నరేష్ ) చేతుల మీదగా విద్యార్థులకు టైలు మరియు బెల్టులు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మరియు యువజన నాయకులు మారేడుపాక మోహన్ బాబు, గట్టు చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సహాయ ప్రభుత్వం, కెసిఆర్ ప్రతి తెలంగాణ రైతుకు బంధువు

### కోరుట్ల శాసనసభ్యులు, జగిత్యాల జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

వార్త మిర్రర్, ప్రతినిధి, కోరుట్ల 17 : జగిత్యాల జిల్లా పోలాస వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కిసాన్ మేళా 2022 కార్యక్రమానికి జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ మరియు జెడ్పి చైర్మన్ దావ వసంత తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయాన రైతు అని, తెలంగాణ ప్రభుత్వం మన దేశంలోనే రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వమని,తెలంగాణలో ప్రవేశపెట్టిన రైతు బంధు రైతు భీమ పథకాలు దేశానికే ఆదర్శని కొనియాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రైతులు తెలంగాణ వైపు చూస్తున్నారని.కేసిఆర్ రైతు పాలిట దేవుడని తెలిపారు.



## చరికొండ దుర్గామాత ఆలయ అభివృద్ధి కీ విరాళం

### రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో దుర్గామాత ఆలయ అభివృద్ధికీ అన్నివిధాలుగా సహకారం అందిస్తానని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ దశరత్ నాయక్, పి ఎ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్, రైతు విభాగం జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లాలీకోట నర్సింహా, వెంకటయ్య, జంగయ్య, భూపాల్, యాదయ్య, లక్ష్మయ్య,రాములు,నరేష్, అంజి నాయక్, సుమన్ నాయక్,నరేష్,కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు



## నాయీ బ్రాహ్మణుల సంకల్ప దీక్షకు మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటీ రోడ్డు అంబేద్కర్ చౌరస్తాలో కార్పొరేట్ సెలూన్ ల ఏర్పాటుకు వ్యతిరేకంగా నాయీ బ్రహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సంకల్ప దీక్షకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గురువారం మద్దతు తెలిపారు, సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నాయీ బ్రాహ్మణుల సంఘం నేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చి రెడ్డి, జాయింట్ కన్వీనర్ రాము గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గా బుచ్చి రెడ్డి, జాయింట్ కన్వీనర్ గా రాము గౌడ్ లు నూతనంగా నియామకమైన సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు, పార్టీ బలో పేతానికి కృషి చేయాలనీ వారికి సూచించారు, కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద నూతన అసెంబ్లీ కన్వీనర్, జాయింట్ కన్వీనర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.



## సాయిబాబను దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శివసాయి వీఆర్ నగర్ కాలనీలోని శ్రీషిర్డీ సాయిబాబా, సూరారంలోని సాయి బాబా దేవాలయాలను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్తీక మసాన్ని పురస్కరించుకొని గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అమనగల్ వైస్ చైర్మన్ గిరి యాదవ్, కడ్తాల్ జెడ్పీటిసి దశరథ్ నాయక్, పి ఎ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు లయక్ అలీ, వెంకటేష్, రైతు అధ్యక్షులు వీరయ్య, జిల్లా రైతు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ రైతు అధ్యక్షులు నర్సింహ, సర్పంచులు కృష్ణయ్య, యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, ఎంపిటిసిలు గోపాల్, లచ్చిరాం నాయక్, రమేష్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మున్సపాలిటీ కార్మికుల సమ్యసలు తెలుసుకుంటున్న అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మున్సిపాలిటీ కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ మున్సిపాలిటీ కార్మికులు వారి సమస్యలను వారి జీతాలను పెంచాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి వారి సమస్యలను జీతాలను పెంచేల చూడాలని అలాగే కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ ని కలిసి విన్నవించడం జరిగింది అలాగే వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ దృష్టికి మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను తీసుకెళ్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు వస్పుల రంజిత్ మిఠాయిపల్లి రమేష్ నరేందర్ నాయక్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి దూర దృష్టితో క్రీడలకు నిలయంగా మారిన చందన చెరువు



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 17 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల్లగూడ చందన చెరువు పోటీ పరీక్షల ఉద్యోగార్థులకు కల్పతరువుగా మారిందని మంత్రి సబితా ఇంద్రా రెడ్డి దూర దృష్టితో అటు పర్యాటక ఇటు క్రీడలకు నిలయంగా మారిన చందన చెరువు ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ జాగింగ్ లు చేస్తున్న స్థానికులు. చిన్న,పెద్దలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద దిరటానికి మంచి పర్యాటక ప్రదేశంగా మారిన సంద చెరువు తాజాగా పోలీస్ ఉద్యోగాల దేహ దారుఢ్యా పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు కసరత్తులు చేస్తూ,ఫిట్ నెస్ పొందటానికి వేదికగా మారిన చెరువు చూసి ప్రజలు .గతంలో గుర్రెపు డెక్కతో నిండి ఉండే చెరువును నేడు ఒక ప్రముఖ ప్రదేశంగా మార్చిన ఘనత మంత్రి దక్కుతుందని హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు

## బూడిద బిక్షమయ్య గౌడ్ తండ్రి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గారి తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు గొంగిడి సునీత జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ నకిరేకల్ శాసనసభ్యులు చీడమర్తి లింగయ్య , తెరాస నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## జులాపల్లి సుక్కగుంట తండా దేవాలయాలకు 10.00.000 రూపాయలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



తల్లకొండ పల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జూలపల్లి, సుక్కగుట్ట తండా గ్రామాలలో లలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయా గ్రామాలలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోరిక మేరకు జూలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో ధ్వజ స్తంభం ఏర్పాటు చేస్తామని, అంబేద్కర్ విగ్రహం మరియు గ్రిల్స్ ఏర్పాటు చేయిస్తామని, నరసింహ స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు మిగతా గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ, వీర భద్ర ,పోచమ్మ గుడుల నిర్మాణానికి 50,000 చొప్పున ఇవ్వడం జరుగుతుందని మరియు యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్స్ అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలమ్మ, యువ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ భాష మౌని తిరుపతయ్య, మాదాయ పల్లి సర్పంచ్ రామస్వామి, రాంపూర్ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, వీరన్నపల్లి సర్పంచ్ లింగం గౌడ్ గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్, వార్డ్ మెంబర్లు జంగయ్య నాగయ్య అనిల్ కుమార్ పాండు మన్యం గ్రామ పెద్దలు గోపాల్ శేఖర్ రెడ్డి యాదగిరి రెడ్డి రిటైర్డ్ ఎఎస్ఐ లక్ష్మోజి ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నీళ్ల వెంకటయ్య గౌడ్ గారి దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్, నవంబర్ 17: సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన నీళ్ల వెంకటయ్య గౌడ్ గారి దశదినకర్మ కు మాజీ ఎమ్మెల్సీ కర్ణ ప్రభాకర్ గారు మరియు టిఆర్ఎస్ నాయకులు కొండ గిరి గౌడ్, రాచకొండ గిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గారు మాట్లాడుతూ వెంకటయ్య గౌడ్ గారు మొదటి మొదటి నుంచి మంచి మనసున్న మనిషిని, నలుగురి మేలుకోరి మనిషని, ఆయనతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. నిజంగా వారిని కోల్పోవడం వారికి కుటుంబానికి పెద్ద లోటని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పోటీ ప్రపంచంలో పుస్తకాలు మంచి నేస్తాలు

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం, వార్త మిర్రర్ : 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం బడంగ్ పేట్ యందు ఈ రోజు 17-11-2022 కార్యక్రమంలో భాగంగా, గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాలైన పుస్తకాలు గ్రంథాలయం లో అందుబాటులో ఉన్నాయి, పోటీ ప్రపంచంలో పుస్తకాలు మంచి నేస్తాలని పుస్తకాలు సామాజిక చైతన్యాన్ని పురిగొలిపే మహత్తర సాధనాలుగా పనిచేస్తాయని తెలిపారు. ఈ యొక్క పుస్తక ప్రదర్శనలో ZPHS బడంగ్ పెట్, మరియు పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొని విజయవంతం చేశారు. మరియు వ్యాస రచన పోటీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం మనోజ్ కుమార్ జడ్పీహెచ్ఎస్ బడంగ్ పెట్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి జానకి రా ములు సత్యనారాయణ మరియు పాలిటెక్నిక్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్ కుమార్ లెక్చరర్లు మరియు గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ యా దయ్య జైహింద్ ప్రసన్న పిలోత్రి రాజు విష్ణు శరత్ కార్తీక్ గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## భువనగిరి పట్టణంలో మత్స్యకారుల సమ్మేళన కార్యక్రమంలో కేంద్ర , బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఎం ఎన్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన మత్స్యకారుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి సమావేశంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బి.జె పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. పిట్టల అశోక్ ముదిరాజ్ రాస వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నరు



## మృతుని కుటుంబానికి 25000/ ఆర్థిక సహాయం అందజేసిన. టిఆర్ఎస్ నేత

### తాజ్పూర్ గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : తాజ్పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్.కె గౌసియా మరణించడం జరిగింది వారికి తన వంతు సహాయంగా టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్ 25 వేల రూపాయలు 25 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ఎంఆర్ఎఫ్ సురేష్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్కే యాకూబ్ సరస నాయకులు పాల్గొన్నారు



## గాంధీ నగర్ యూత్ కి కిర్కెట్ కిట్టు ను అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సపాలిటీల్లో గాంధీ నగర్ యూత్ కి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కిర్కెట్ కిట్టు ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్. చంద్రశేఖర్. కొండల్. సత్యం తదితరులు పాల్గొన్నారు



## పోడు భూముల సమస్యలను పరిష్కరించండి మంత్రి సత్యవతి రాథోడ్ కు వినతిపత్రం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పోడు భూముల కమిటీ చైర్మన్ సత్యవతి రాథోడ్ కు నారాయణపూర్ సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి ఆధ్వర్యంలో నారాయణపూర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోడు భూము రైతులు మంత్రికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మందు గుల బాలకృష్ణ తెలంగాణ బిక్షం గౌస్ ముద్దు తోడు భూముల రైతులు తదితరులు పాల్గొన్నారు



## రీజినల్ మేనేజర్ రవీందర్ ని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో చార్మినార్ రీజినల్ మేనేజర్ రవీందర్ కి బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం క్రెడిట్ శ్రీనివాస్ .బ్రాంచ్ మేనేజర్ సుధీర్ గుడి తండా సర్పంచ్ స్వప్న సురేష్ నాయక్, బద్య నాయక్ మరియు రవి నాయక్ పాల్గొనడం జరిగింది



## పార్లమెంట్ కోర్ కమిటీ సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

### రాష్ట్ర బిజెపి నాయకులు సుధ గాని హరిశంకర్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ పరిధిలోని హోటల్ వివేరాలో భువనగిరి పార్లమెంటు కోరకంటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వ పథకాలని ప్రజలకు చేరవేయాలని రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం అని తెలిపారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు నల్లపూస రాజు బూర మైసూర్ పాల్గొన్నారు



## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని పల్గుగుట్ట తాండలో రాత్లావత్ లక్ష్మణ్(58) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ: రఘునందన్, సర్పంచ్ కవిత రాంగోపాల్, మున్య నాయక్, పూలసింగ్, లక్ష్మణ్, కృష్ణ కుమార్, బండ శ్రీను, అశోక్ కుమార్, దుద్య, TRS పార్టీ నాయకులు, గ్రామస్తులు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో దొంగల బీభత్సం



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ లో గల స్థానిక ఇందిరానగర్ ఏడో వార్డులో జోగు పరమేష్ ఇంట్లో దొంగల బీభత్సం చేయడం జరిగింది అలాగే బంగారం వెండి ఆభరణాలు పోయినట్టు తెలిపారు



## ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం. మంత్రి చామకూర మల్లారెడ్డి

వార్త మిర్రర్ జవహర్ నగర్ : పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కావద్దని సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో (49) మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్దిదారులకు గురువారం వీఆర్వో కార్యాలయంలో చెక్కులను మంత్రి మల్లారెడ్డి, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సుమారు(49) మందికి కళ్యాణలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి 1,00,116/- రూపాయలచొప్పున చెక్కులను మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామకృష్ణారావు, తహసిల్దార్ అనిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ సన్మానించిన చేరాల వంశీ

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం, వార్త మిర్రర్ : తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని అనేకమైన సామాజిక సమస్యల పైన అనేకమైనటువంటి విద్యారంగ సమస్యల పైన ఉద్యమిస్తున్నటువంటి ఒక గొప్ప సంస్థ తెలంగాణ పద్మశాలి విద్యార్థుల సంఘం అని రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో నికాస్ అయినటువంటి సైనికులు ఉద్యమకారుల చే నిర్మించబడి ప్రతి జిల్లాలో కూడా జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ చే పేద ప్రజలకు అండగా వుండి సేవ కార్యక్రమలు చేస్తునటువంటి సంఘం తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం ఈ సంఘం ద్వారా అనేకం అయినటువంటి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తా ఉన్నాం ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలకు ఎన్నో విజయాలను అందిస్తున్న. దీనిని ఇంకింత విస్తృత పరచడానికి త్వరలోనే ఉద్యమాల గడ్డ అయినటువంటి మంచిర్యాల జిల్లా కేంద్రంలో త్వరలోనే తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అదేవిధంగా విద్యార్థి మహా గర్జన సభను త్వరలోనే చేపట్టబోతున్నాము, దీనిని మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి సబ్బండవర్ణాలు విద్యాసంస్థలు అదేవిధంగా తోటి విద్యార్థి సంఘాలు మేధావులు ముఖ్యంగా పద్మశాలి కుల పెద్దలందరూ ఆశీర్వదించి ఈ యొక్క పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని తదనంతరం రాష్ట్ర విద్యార్థి మహా గర్జన సభను విజయవంత చేయవలసిందిగా కోరారు



# నవాబుపేటలో పర్యటించిన బిజెపి జడ్చర్ల ఇంచార్జ్ నాయకురాలు బాలా త్రిపుర సుందరి



వార్త మిర్రర్ జడ్చర్ల : గురువారం నవాబుపేట లో జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు బాలా త్రిపుర సుందరి పర్యటించారు. నవాబు పేట లో రోడ్డు విస్తీర్ణం కొరకు నిరుపేద ప్రజల గృహాలను అక్రమంగా కూల్చివేయడం జరిగింది. గూడు కూలిపోయి ఇల్లు లేని నిరుపేద ప్రజల బాధలు బిజెపి నాయకులతో కలిసి తెలుసుకున్నా బిజెపి జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు బాలా త్రిపుర సుందరి అనంతరం బాలా త్రిపుర సుందరి మాట్లాడుతూనవాబుపేట లో రోడ్డు విస్తీర్ణ వల్ల గృహాలు కోల్పోయిన వారికి ఇచ్చిన హామీలు వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని ఇల్లు కోల్పోయి ఆరునెలలు అయిన ఇప్పటివరకు ఎలాంటి సహాయం చేయలేదు ఇల్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పారు కానీ ఇప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణంలోనే ఉన్నాయి. ఇల్లు కోల్పోయిన బాధితులుకు వచ్చే గురువారం లోపు అధికారులు స్పందించి ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేయకపోతే బిజెపి అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంనీ ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. యాదయ్య, నర్సింలు, శ్రీనివాసులు, బీజేవైఎం రాజాపూర్ మండల నాయకులు ఆదిత్య, సత్యనారాయణ, మల్లేష్, శ్రీనివాసులు, చంద్ర ప్రకాష్ రెడ్డి, వీరన్న, రామకృష్ణ, రాజు, పెద్ద మల్లయ్య, బాలయ్య, జనార్ధన్, సత్యనారాయణ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ఉరుకొండ మండల పరిధిలో 11 మందికి 6.50 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో గల ఊరుకొండ గ్రామంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఉరుకొండ మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.6.50 లక్షల విలువైన చెక్కులను మండల టిఆర్ఎస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కూడా సీఎంఆర్ఎఫ్ పథకం ఉన్నప్పటికి పేదలకు పెద్దగా ఒరిగింది ఏమి లేదన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం ఆర్థిక స్థోమత లేక దవాఖానలో చేరిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధితో అండగా ఉంటున్నారాని అన్నారు. ప్రజలు సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# చిట్యాల మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ పనుల పరిశీలన

### సంక్రాంతి వరకు మార్కెట్ పనులు పూర్తి కావాలి అని ఆదేశం.. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలలో సంక్రాంతి వరకు సమీకృత మార్కెట్ లను పూర్తి చేసేందుకు కృషి సమీకృత మార్కెట్ల పూర్తి నిర్మాణానికి సరిపడ నిధులను మంజూరు చేయిస్తాం పట్టణ వాసులు ఇబ్బందులకు గురికాకుండా సిఎం కేసీఆర్ సమీకృత మార్కెట్ల నిర్మాణానికీ శ్రీకారం చుట్టారు సీఎం కేసీఆర్ సారథ్యంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో పట్టణాలు కొత్తరూపు దాల్చుకున్నాయి నకిరేకల్ నియోజకవర్గ ప్రజల కలల ప్రాజెక్టు బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి సీఎం కేసీఆర్ చొరవతో, మంత్రులు కెటిఆర్, జగదీశ్ రెడ్డి సహకారాలతో పెండింగ్ పనులకు 80 కోట్లు మంజూరు చేయించడం జరిగింది ప్రాజెక్ట్ పూర్తికై భూసేకరణ కొరకు 20 కోట్లను మంజూరు చేయించడం జరిగింది నకిరేకల్ నియోజకవర్గాన్ని సస్యశ్యమలం చెయ్యడమే మా లక్ష్యం ఉదయ సముద్రం ప్రారంభోత్సవానికి లక్ష మందితో కేసీఆర్ ఘన స్వాగతం చెపుతాం చిట్యాల - భువనగిరి డబల్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది పనులు వేగవంతంగా పూర్తి కావాలని అధికారులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



## ఫిజికల్ ట్రైనింగ్ కు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కలిసిన కానిస్టేబుల్ అభ్యర్థులు



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఆర్మీ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సుమారు 400 మందికి ఫిజికల్ ట్రైనింగ్ కొరకు గ్రౌండ్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, షాట్ పుట్స్, లాంగ్ జంప్ వంటి సౌకర్యాల ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే ని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హెచ్ఎంటీ గ్రౌండ్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రైనింగ్ ఏర్పాట్లకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన 100 మంది గొల్లోని పల్లి గ్రామ యువజన సంఘాల నాయకులు

కండువా కప్పి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం గొల్లోని పల్లి గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు గురువారం ఆర్ ఎస్ పార్టీ లో చేరిన గొల్లోని పల్లి యువజన సంఘాల నాయకులు వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి చేరిన వారిలో జగన్, రాజేష్, శివ, శేఖర్, రాజు మహేష్, రాజేష్, కృష్ణ,జంగయ్య ఈదన్న, శ్రీను, నర్సింహా, తదితరులు చేరారు.ఈ కార్యక్రమం లో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,బన్నే శేఖర్,సతీష్,జగన్, సుమన్ నాయక్,వినోద్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు

## బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలము గ్రామములో (పూసల)తన్నీరు బాలమ్మ ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మేమున్నము అని వారికి ధైర్యాన్ని ఇస్తు వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని అలాగే వారికి 3000 రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ ఈ కార్యక్రమంలో పెద్ధమనిషి రామచంద్రయ్య గారు వారికుప్పల వినయ్ నుకం శివ వరికుప్పల్ల మల్లేష్ పూసల అశోక్ వరికుప్పల శ్రీకాంత్ పూసల లక్ష్మణ్ మాధరం రాజు గౌడ్ పూసల ధనుంజయ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## వాలీబాల్ పోటీలలో ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ


భువనగిరి నవంబర్ 17 వార్త మిర్రర్ : ఈనెల 15 16వ తేదీలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్ కళాశాలల బాలుర వాలీబాల్ పోటీలలో భువనగిరి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల కు చెందిన క్రీడాకారులు ప్రథమ బహుమతిని పొందారు పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఎం గణేష్ డి అరుణ్లు దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం తరపున విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపిక అయిన విద్యార్థులను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ కృష్ణారావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, వ్యాయామ అధ్యాపకులు బి పాండు రంగం, గెలుపొందిన క్రీడాకారులును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఈ కిష్టయ్య, పి బాల్రెడ్డి, న్ సత్యనారాయణ, కే బాలరాజు, ఎం సుధా, లక్ష్మీలత, స్నేహాలత, శివప్రసాద్, శశికిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేద 34 కుటుంబాల బాలికలకు

కోరుట్ల, వార్త మిర్రర్ 17 : కోరుట్ల మండల పరిధిలోని గ్రామాల నుండి వచ్చే విద్యార్థినులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాసులను అందజేశారు.కోరుట్ల ప్రభుత్వ బాలికల కళాశాల లో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, ప్రముఖ వ్యాపారవేత్త బీడీ లీవ్స్ కాంట్రాక్టర్, ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అహ్మద్ అబ్దుల్ నయీం వచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ మాట్లాడుతూ ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అహ్మద్ అబ్దుల్ నయీం, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అహమ్మద్ అబ్దుల్ అక్రమ్ నిరుపేద విద్యార్థుల కుటుంబాలచే మన్ననాలు పొందారు అని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అహ్మద్ అబ్దుల్ నయీం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యారంగంలో ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయం చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, జగిత్యాల్ జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు నజియా మోసిన్, సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ముబీన్, జమే మస్జిద్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ మసి ఉద్దీన్,కళాశాల లెక్చరర్ సమీనా బేగం, జానయ్య, రమేష్, శ్రీనివాస్ విజయ్, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్డెంట్ ఫుల్ సింగ్ నాయక్, ఆర్టీసీ బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్, ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మహమ్మద్ నసిర్,అక్రమ్, కళాశాల సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో వైభావంగా కోటి దిపోత్సవము



కోరుట్ల, వార్త మిర్రర్ 17 : భక్తుల్లో భక్తి పారవశ్యం కలిగించిన కోరుట్ల కోటిదీపోత్సవం చివరి అంకానికి చేరుకుంది. ఈరోజుతో దీపోత్సవం ముగియనుంది. 15వ తేదీన ప్రారంభం అయిన కోటిదీపోత్సవం ప్రతి రోజూ వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తుల ప్రశంసలు అందుకుంది. కోటిదీపోత్సవం కనుల పండువగా సాగుతోంది. వేలాదిమంది భక్తులు ఈ కోటిదీపోత్సవాన్ని కనులారా వీక్షించి తరిస్తు న్నారు. కోటిదీపోత్సవ వేడుకతో అలరారుతోంది.ఇవాల్టితో కోటి దీపోత్స వం ముగి యనుంది. కోరుట్ల కోటిదీపో త్సవంలో పల్లకీ సేవలు, ప్రవచనాలు, అనుగ్రహ భాష ణలు, సప్త హారతి, కల్యాణోత్సవాలు, కుంకుమార్చనలు, దీపోత్సవాలతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.దీపం జ్ఞానానికి చిహ్నం, వెలుగు అభివృద్ధికి మార్గం. అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి సమాజాన్ని విజ్ఞానం – ఆధ్యాత్మిక దిశగా జాగృతం చేయటమే ఇలాంటి కార్యక్రమాల్లోని అంతరార్థమని చెప్పారు." ఎంతోకాలంగా సమాజం బాగు కోరి నిర్వహిస్తున్న " కోరుట్ల కోటి దీపోత్సవకార్యక్రమం " ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది.

# దొంగతనాలపై గొర్రెల కాపరులకు గొర్రెల మేకల పెంపక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అవగాహన

భువనగిరి,నవంబర్17 వార్త మిర్రర్ భువనగిరి మండలంలోని రాయగిరి గ్రామంలో గొర్రెల మేకల పెంపందార్ల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం దొంగతనాలపై గొర్రెల కాపరులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి రూరల్ ఎస్సై హెచ్ రాఘవేందర్ గౌడ్, గొర్రెల మేకల పెంపొందారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ లు హాజరై, మాట్లాడారు. ఎస్సై రాఘవేందర్ మాట్లాడుతూ గొర్ల కాపరులు ఒకే దగ్గర గొర్రెల షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని , ఇటీవల జరిగిన దొంగతనాలపై విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఐదు, ఆరుగురు కలిసి ఒకే ప్రాంతం వద్ద గొర్రెల మంద ఏర్పాటు చేసుకొని, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గతంలో దొంగతనాలు ఇంటిలో, ఇండ్లలో జరిగేవని, ప్రస్తుతం దొంగలు గొర్రెలు, బర్రెల దొంగతనాలు చేస్తూ రూటు మార్చినట్లు తెలిపారు. గొర్రెల మంద వద్ద కుక్కలను పెంచుకోవాలని సూచించారు. గొర్రెల మంద వద్ద సీసీ కెమెరాలు తో పాటు అలారం వచ్చే విధంగా ప్రత్యేక సిస్టం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గొర్ల మంద వద్ద అనుమానితులు కనబడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల దొంగలను గుర్తించుటకు పోలీసు శాఖ వారు ప్రత్యేక నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి, గొర్రెల మంద వద్ద పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. దొంగతనాలు జరిగిన గ్రామాలలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి , దొంగలను గుర్తించి, గొర్రెలను రికవరీ చేయాలని కోరారు. గొర్రెల దొంగతనాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ భూములలో గొల్ల, కురుమలకు ఒకే దగ్గర సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించాలని , ఆ ప్రదేశం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, దొంగతనాలను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంకుందర్ల సంఘం



జిల్లా ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, భువనగిరి మండల కార్యదర్శి పాక జహంగీర్, మండల అధ్యక్షులు దేవునూరి బాలయ్య, సొసైటీ అధ్యక్షులు మన్నెబోయిన రాజలింగం, జిల్లా నాయకులు ఎల్లంల వెంకటేష్, తెల్జురి మల్లేష్, రాయగిరి గొర్రెల కాపరులు మల్లెబోయిన ఐలయ్య, బాలరాజు, కృష్ణ మచ్చ జహంగీర్, కొత్త నర్సింహా, పర్వతాలు, శ్రీశైలం, మల్లేష్, గుండెబోయిన శ్రీశైలం, గట్టయ్య,ముద్దం కొమురయ్య,మేకల వెంకటేష్, శ్రీశైలం, ఐ ల్లయ్య,మల్లేష్, మచ్చ శ్రీశైలం,ఐల్లయ్య, మెడ బోయిన రాములు, ముకముల కొండయ్య, నాగుల రమేష్, ఎం కృష్ణ లు పాల్గొన్నారు.

# భువనగిరిలో భారతీయ జనతా పార్టీ భువనగిరి లోక్ సభ నియోజకవర్గ పార్లమెంటరీ ప్రవాస్ యోజన కోర్ కమిటీ సమావేశం



భువనగిరి నవంబర్ 17 వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో భారతీయ జనతా పార్టీ భువనగిరి లోక్ సభ నియోజకవర్గ పార్లమెంటరీ ప్రవాస్ యోజన కోర్ కమిటీ సమావేశం ఓ ప్రైవేట్ హొటల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర బొగ్గు, గనులు మరియుపార్లమెంటరీ వ్యవహారాల శాఖామాత్యులు ప్రహ్లాద వెంకట్ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దుష్ట సంహారం చేసినట్టుగా ఇక్కడ దుష్టపరిపాలనఅంతమొందించడానికి నరసింహస్వామి ఆశీస్సులతో భువనగిరి నుండి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రం లో అవినీతి పరిపాలన సాగుతుందని, దేశంలో అవినీతి రహిత పాలన లాగే తెలంగాణలో కూడా అవినీతి పరిపాలన రహిత పాలన అందించటమే ప్రధాని నరేంద్ర మోడీ ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుమారుడు కేటీఆర్ మాట్లాడే ప్రతి మాట అబద్ధమని ఆయన అన్నారు. కేసీఆర్ తన పార్టీ పేరు మార్చారని , ఆయన భ్రమ లో ఉన్నారని అన్నారు. ఇక బొగ్గు గనుల విషయం కొస్తే అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని సింగరేణి లో రాష్ట్ర ప్రభుత్వ వాటా యాభై ఒక శాతం ఉండగా కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం మాత్రమే ఉందని దీనివల్ల న్యాయపర చెక్కులు కూడా వస్తాయని మాకు తెలుసని, అది ప్రైవేట్ పరం చేసే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదని ఆయన అన్నార . గ్లోబల్ టెండర్లు పిలిచి మరి బొగ్గు గనులను లీజుకు ఇస్తున్నామని , తెలంగాణలో మాత్రం టెండర్లు లేకుండానే నామినేషన్ ద్వారా తమబినామీలకుఅప్పగిస్తున్నారని మంత్రి అన్నారు. అనంతరం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన మత్స్యకారులతో ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి ప్రహ్లాద వెంకట్ జోషి పాల్గొన్నారు. మత్స్యకారుల నుద్దేశించి ప్రసంగించారు. అనంతరం జనగాం కు బయలుదేరి వెళ్లారు .ఆయన వెంట భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యాంసుందర్, మాజీ ఎమ్మెల్యే సంకినేని తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి
### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి నవంబర్ 17 వార్త మిర్రర్ : పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం అందించడం ప్రభుత్వం లక్ష్యం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన మదర్ కి రూ.30,000 సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కును బాధితునికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్బంధువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని,రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్,రైతు భీమా.రైతు బంధు పథకాలు,మిషన్ భగీరథ,కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టు టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అయిందని అయన తెలిపారు.పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వంతో గ్రామాల రూపు రేఖలు మరాయి అని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి పల్లె ప్రగతిలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన తెలిపారు.ప్రజల్లో ఒక నమ్మకాన్ని ,భరిసాను ఈ ప్రభుత్వం నింపిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మారుపాకుల సురేష్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, దొంతం చంద్రశేఖర్ రెడ్డి,వంకునవత్ బిక్కు, వాడిత్య బాలు,కేతవత్ రవీందర్, కుంభం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో భారత జాతీయ స్వాతంత్రోద్యమ అంశాలపై సదస్సు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : దేశంలో పాలన ఫాసిస్ట్ రూపంలో మారుతూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ, భారత రాజ్యాంగ స్ఫూర్తి ఆనవాళ్లు లేకుండా చేస్తున్న పరిస్థితులు నేడు నెలకొన్నాయని వీటిని ఎదిరించడానికి ఫాసిజనీ ఎదిరిద్దాం లౌకిక వాదాన్ని సాధిద్దాం అనే నినాదంతో ఈనెల 19 ,20 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రెండు రోజుల మేధో మదన సదస్సు ఆహ్వాన పత్రికలను గురువారం మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పలు ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ భారత్ బచావో మేధో మదన సదస్సులో పాల్గొని సలహాలు సూచనలు చేయవచ్చని, లేదా వాట్సాప్ నెంబర్ 7995539191 ద్వారా సూచనలు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు, యుటిఎఫ్



నాయకులు బక్క శ్రీనివాస్ చారి, డిటిఎఫ్ నాయకులు గణేష్, కస్తూరి ప్రభాకర్, జ్వాల వెంకటేశ్వర్లు, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు దశరథ నాయక్, సిరికొండ రిషికేష్ రాజు, అజయ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం



పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారంగా కార్తీక మాసోత్సవ వజ్రగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహోత్సవములు అత్యంత వైభవముగా శైవాగమోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆచార్యత్వమున ప్రారంభించడం జరిగింది. ఉ5గం సుప్రభాత సేవ మహాన్యాసపూర్వక విశేషోత్సవము, విశిష్ట పూజా, ఉ10 గంటలకు మహా అన్నదానం కార్యక్రమం స్వయంప్రభ భారత్ గ్యాస్శ్రీమతి పల్లేరు స్రవంతి దామోదర్ దంపతుల కుమారుడు విభావాస్ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు . ఆలయ ధర్మకర్తలు, పోచుసుజాత రాజు,కందుకూరి శ్రీధర్ ,యర్రం రాజు, రఘుపతి, బండి శ్రీధర్ ,ఏకు రఘుపతి పాల్గొన్నారు.



### అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసాయం అందించిన మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 17 : చుక్కపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల కిందట కొపు పెద్దరామయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 5000 వెల రూపాయలు ఆర్థిక సాయం అంద చేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్ టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ రైతు కమిటీ అధ్యక్షుడులు గుమకొండ మల్ రెడ్డి నాయకులు శివుడు కృష్ణ మల్లయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్ని తీర్చిదిద్దటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### విద్య ద్వారానే సామాజిక మార్పు,ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి
### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి నవంబర్ 17 వార్త మిర్రర్ : కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్ని తీర్చిదిద్దటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ పరికరాలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనఊరు – మన బడి,మన బస్తీ –మన బడి పథకంకి ఎంపిక అయిన పాఠశాలలకు మరమ్మతులు చేయడం జరిగింది అని ఆయన గుర్తు.ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సైన్స్ ప్రయోగాలు చేస్తూ తీదేడు గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని తెలియజేశారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తు హాజరు శాతాన్ని పెంచాలని కోరారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక గురుకులలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.గురుకులలో ప్రతి విద్యార్థికి రూ.1.20లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం తన ప్రత్యేకతను చాటుకోనుంది,ఇటువంటి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడం,వాటిని విజయవంతంగా అమలుచేయడం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యం అని పేర్కొన్నారు.కొత్త గురుకులాల ఏర్పాటును బలహీన వర్గాల వారు హర్షిస్తున్నారు.రాజుల కాలంలో గురుకులాల్లో కొందరికే విద్య పరిమితమై ఉండేది అని, సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చారు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ద్వారా భావితరాలకు బంగారు బాటలు వేస్తున్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్,చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ



వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షులు సాగర్ రావు,సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వింజమూరి రవి, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, తెరాస నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మద్రు రామారావు,కాయితి బచ్చిరెడ్డి,ఊరే జనార్దన్, జెల్లా వెంకటేశ్వర్లు,దాసరి తిరుపతి యాదవ్,మద్రు శ్రీనివాసరావు, గంటెల ఆంజనేయులు,సందె యేసు,సందె దేవయ్య, మోరుపోజు రాజు, వీరమల్ల వెంకటయ్య, రాశిక పాండయ్య, సిమర్ల రాములు, దాసరి ముత్తయ్య,షేక్ సిద్దిక్,రహంతుల్లా,టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్,వార్డు సభ్యులు చింతకుంట్ల మమత రాకేష్,బొడ్డు ఎసమ్మ చెన్నయ్య,యువజన నాయకులు మెరిక శంకర్,సిమర్ల రమేష్,వీరమల్ల జగదీష్,రాశిక శ్రీశైలం,మునగాల అశోక్, బొడ్డు అంజి,సిమర్ల శంకర్, పంబాల చెన్నయ్య,జక్కుల మధు,ఇడమోని నాగేష్, శ్రీశైలం,మహేష్,సిమర్ల ఆంజనేయులు, అనిల్, శ్రీశైలం, పూల యాదయ్య,అండేకార్ అశోక్,కుంభం శ్రీశైలం గౌడ్, దండెకార్ ప్రసాద్,మోహన్,నాదిరి రమేష్,బాదేపల్లి నీరంజన్, అరేకంటి మురళి,తదితరులు పాల్గొన్నారు.



## లోక సభ ప్రవాస్ యోజన నూతన ఓటర్ల సమావేశ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

### రాష్ట్ర బిజెపి నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన ఓటర్లతో సమావేశ కార్యక్రమంలో కేంద్ర పార్లమెంటరీ బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ సుధా గాని హరి శంకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరవేయడానికి సైనికుల పనిచేయాలని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వార్త మిర్రర్ కు స్పందన సినిమా హాల్ను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



నాచారం,వార్త మిర్రర్, నవంబర్17: "మల్లాపూర్ పివిఆర్ లో ప్రేక్షకుల నిలువు దోపిడి" కథనంపై స్పందించిన కాప్రా సర్కిల్ ఇన్చార్జి ఫుడ్ ఇన్స్పెక్టర్ పవన్ తనిఖీలు నిర్వహించారు.పివిఆర్( నోమా టాకీస్)లో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని, ఎమ్మార్పీ ప్యాకింగ్ ఫుడ్ ఐటమ్స్ లేకుండా నాన్ ప్యాకింగ్ ఫుడ్ ఐటమ్స్ అందించడంతో వాటి నాణ్యతను పరిశీలించారు.శాంపిల్స్ సేకరించి ల్యాబ్ పంపిస్తామన్నారు. ఎఫ్ ఎస్ ఎస్ లైసెన్స్, క్యాంటీన్ నిర్వహణ కావల్సిన ప్రతి సర్టిఫికెట్ను పరిశీలించారు.క్రేవీ హివే ఫుడ్ లైసెన్స్ విద్యానగర్ అడ్రస్ ఉండి, మల్లాపూర్ పివిఆర్ లో ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.థర్డ్ పార్టీ పార్టీ లైసెన్స్ పై పరిశీలిస్తామన్నారు.



## పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రజాసేవకుడు పాపిశెట్టి రాము

### చెన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పాపిశెట్టి రాము

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామంలో చనిపోయిన అంకుమల్ల చెన్నమ్మ మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ సాయిరాం మెడికల్ ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము పరమశించడం జరిగింది వారి కుటుంబానికి 25కేజీ.3000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ శేఖర్ చౌదరిపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు



## పొడు భూముల సమస్యలపై కలెక్టర్ కి వినతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: మండలంలోని రాచకొండకు పొడు భూముల సమస్య పరిష్కారిచలని,గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతులకు పట్ట పాసు పుస్తకాలు వెంటనే జారీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి కి రైతులతో ఏఐసీసీ సభ్యురాలు,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పాల్వాయి స్రవంతి, టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత కలిసి వినతి పత్రం అందజేశారు.తక్షణమే పోడు భూముల సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల రమణారెడ్డి,మైలరం రాములు,అందె నరేష్ యాదవ్,గుత్తా రవీందర్ రెడ్డి, బైకని నరేందర్ యాదవ్, దంటిక అశోక్,దంటిక కూమార్ దోతి లింగస్వామి,చింతల లింగస్వామి,మాదరగోని,లక్ష్మయ్య,కోండ రవి,చెక్క కిరణ్, గట్టు శ్రీను,ఉప్పరగోని జంగయ్య,రమావత్ రాజు, అనగల్ల శివాజీ,రైతులు పాల్గొన్నారు

## పొడు భూముల సమస్యలపై కలెక్టర్ కి వినతి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: మండలంలోని రాచకొండకు పొడు భూముల సమస్య పరిష్కారిచలని, గత 70 సంవత్సరాలుగా సాగు చేసు కుంటున్న రైతులకు పట్ట పాసు పుస్త కాలు వెంటనే జారీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి కి రైతులతో ఏఐసీసీ సభ్యురాలు, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పాల్వాయి స్రవంతి, టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత కలిసి వినతి పత్రం అందజేశారు.తక్షణమే పోడు భూముల సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల రమణారెడ్డి,మైలరం రాములు,అందె నరేష్ యాదవ్,గుత్తా రవీందర్ రెడ్డి, బైకని నరేందర్ యాదవ్,దంటిక అశోక్,దంటిక కూమార్ దోతి లింగస్వామి,చింతల లింగస్వామి, మాదరగోని, లక్ష్మయ్య,కోండ రవి,చెక్క కిరణ్, గట్టు శ్రీను,ఉప్పరగోని జంగయ్య,రమావత్ రాజు, అనగల్ల శివాజీ,రైతులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ కృషి

**తెలంగాణ రాష్ట్రం 70ఏండ్లలో సాధించాల్సిన అభివృద్ధిని కేవలం ఎనిమిదేండ్లలో సాధించాం**

**కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి**

**సీఎం కేసీఆర్ ప్రతి పథకం వెనక మానవీయకోణం**

**గ్రామ గ్రామాన వైకుంఠ దామాలు, డంపింగ్ యాడ్ లు, పల్లె ప్రకృతి వనాలు**

**దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



చింతపల్లి నవంబర్ 17 వార్త మిర్రర్ : గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.గురువారం చింతపల్లి మండలం మాదనపురం గ్రామంలో చేపట్టిన సీసీ రొడ్డు పనులను,రూ.12.60లక్షలతో నిర్మించిన స్మశాన వాటికను,పల్లె ప్రకృతి వనాని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని అన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు.గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు.ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు వీలుగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను మంజూరు చేయడంతో పాటు డంపింగ్ యార్డులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. గ్రామస్తులకు మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన జలాలను సరఫరా చేస్తున్నదన్నారు అని ఆయన తెలిపారు. ప్రతీ గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనాలు, అంతిమ సంస్కారాల కోసం వైకుంఠ ధామాలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు.గ్రామాలవారీగా నాలుగేండ్ల అభివృద్ధి ప్రణాళిక ను ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ప్రతీ ఏటా రూ.9,916 కోట్ల నిధులు సమకూరుతున్నాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం 70ఏండ్లలో సాధించాల్సిన అభివృద్ధిని కేవలం ఎనిమిదేండ్లలో కితాబిచ్చారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ పకడ్బందీగా అమలవుతున్నాయని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం గ్రామాల్లో పండువలా కొనసాగుతోందన్నారు. జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కేసీఆర్ సర్కార్ సాకారం చేస్తున్నదని అన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి సరిపడ నిధులను ప్రభుత్వం ఎప్పటికప్పుడూ విడుదల చేస్తున్నదని అన్నారు. ప్రతి పేదింటి బిడ్డ పెళ్లికి లక్ష 116 లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందజేస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సొంత జాగాలో ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. గత కొంత కాలంగా పెండింగ్లో ఉన్న పింఛను వచ్చే నెల నుంచి అమలు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపీడి కిష్టారెడ్డి,స్థానిక సర్పంచ్ ఉడుత అఖిల,సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వింజమూరి రవి,మాస భాస్కర్,ఉడుత అక్రమ్ యాదవ్,అండేకార్ అశోక్,కుంభం శ్రీశైలం గౌడ్,ఈరటి మల్లేష్,దండెకార్ ప్రసాద్,మోహాన్,నాదిరి రమేష్,బాదేపల్లి నీరంజన్,అరేకంటి మురళి,తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాలకు బస్సు నడపాలని వినతిపత్రం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ బస్సు డిపోలో మిర్యాలగూడ నుండి శాంతినగర్ వరకు బస్సు నడపాలని మిర్యాలగూడ బస్ డిపో డిప్యూటీ మేనేజర్ గురువారం గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ వినతిపత్రులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతం లో గుండా మూడు బస్సు లు నడిచేయని, రోడ్డు పరిస్థితి బాగోలేనందువలన ఈ సర్వీస్ లను నిలిపియడం జరిగింది. కానీ ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా రోడ్డు మరియు బ్రిడ్జిలు వేయడం జరిగింది. కావున ఈ ప్రాంతం నుండి మూడు గ్రామ పంచాయతీలకు వెళ్లే విధంగా సౌకర్యం ఉన్నది .కాబట్టి ఈ ప్రాంత ప్రజలు మిర్యాలగూడకు మరియు వేరే ప్రాంతాలకు వెళ్ళుటకు అదేవిధంగా హాస్పిటల్స్ ,కోర్టు, స్కూల్స్ ,కాలేజీ లకు వెళ్లేవారికి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కావున తక్షణమే ఈ మూడు గ్రామ పంచాయతీల ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు వారిని కలవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ వినోద్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్య వైద్యం ఉపాధి తో పాటు దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 17 : ఈరోజు తలకొండపల్లి మండలంలోని జూలపల్లి సుక్కగుట్ట తండా గ్రామాలలో లలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయా గ్రామాలలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోరిక మేరకు జూలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో ధ్వజ స్తంభం ఏర్పాటు చేస్తామని అంబేద్కర్ విగ్రహం మరియు గ్రిల్స్ ఏర్పాటు చేయిస్తామని నరసింహ స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు మిగతా గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ, వీర భద్ర ,పోచమ్మ గుడుల నిర్మాణానికి 50,000 చొప్పున ఇవ్వడం జరుగుతుందని మరియు యువకులకు క్రికెట్ వాలీబాల్ కిట్స్ అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలమ్మ, యువ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ భాష మౌని తిరుపతయ్య, మాదాయ పల్లి సర్పంచ్ రామస్వామి రాంపూర్ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి వీరన్నపల్లి సర్పంచ్ లింగం గౌడ్ గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్ వార్డ్ మెంబర్లు జంగయ్య నాగయ్య అనిల్ కుమార్ పాండు మన్యం గ్రామ పెద్దలు గోపాల్ శేఖర్ రెడ్డి యాదగిరి రెడ్డి రిటైర్డ్ ఎఎస్ఐ లక్ష్మోజి ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిమన్యు అగస్త్యకు సన్మానం



మేడ్చల్ జిల్లా కార్యాలయం,వార్త మిర్రర్,నవంబర్17: ప్రభుత్వ అధికారులు సమాచార మీడియా సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి పరుగులు పెడుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిమన్యు అగస్త్య పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిమన్యు అగస్త్యను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులంతా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలోని ప్రింట్ అండ్ మీడియా ఎలక్ట్రానిక్ వర్కింగ్ జర్నలిస్టులంతా జిల్లా స్థానిక అధికారులతో అనుబంధంగా ఉంటూ జిల్లా స్థానిక అధికారుల సమావేశాల్లో పాల్గొంటూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధిలో మీడియా ప్రతినిధులు భాగస్వామ్యులుగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విల్సన్ ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్,మాజీ అధ్యక్షులు మురళియాదవ్,అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి,యూనియన్ నాయకులు,గడ్డమిదివాసు, ప్రకాష్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జన్మదిన వేడుకలు

కాప్రా,వార్తా మిర్రర్,నవంబర్17:చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిరామ్మోహన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు చక్రిపురం సిరి గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో రాష్ట్ర హంశాఖ మాత్యులు మహమూద్ అలీ,నగర మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,ఎమ్మెల్సీ దయానంద్,ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ శివమణి,ప్రభు దాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,బన్నాల గీత ప్రవీణ్,మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య,గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు,మేకల హన్మంతు రెడ్డి, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు చింతల విజయశాంతి రెడ్డి,మీనా ఉపేందర్ రెడ్డి,రాచురి సునీత, సబితా, రాము సునీత యాదవ్,మాజీ కార్పొరేటర్లు సామ స్వప్న రెడ్డి,మమత సంతోష్ గుప్తా, డిపిరెడ్డి పద్మ,నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి,కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, ఫిర్జాదిగూడ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి,వివిధ ప్రభుత్వ శాఖల ఆధికారులు,సిబ్బంది,వివిధ డివిజన్ల అధ్యక్షులు, కాలనీ సంఘాల సభ్యులు,టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, సోదరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## బీఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 17 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ కు చెందిన వార్డ్ నెంబర్ గుజ్జల శ్రీనివాస్ రెడ్డి సతీమణి పుష్ప అనారోగ్యంతో ఉండగా గురువారం పరామర్శించారు.,ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మహ్మద్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, డివిజన్ టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఉప్పలయ్య, టిఆర్ఎస్ పార్టీ భగత్ సింగ్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ సామ్రాట్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, డివిజన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ వరదరాజు, డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పంగ రాజు, స్టూడెంట్ వింగ్ యూత్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ గౌడ్, తెరాస సీనియర్ నాయకులు ప్రభాకర్, భాస్కర్ రెడ్డి జిల్లా వెంకటేష్, సుభాష్, శ్రీధర్ గౌడ్, మూర్తి, ఎల్ఐసి రాజు,లక్ష్మణ్ యాదవ్,భాస్కర్ రెడ్డి,రాములు, లక్ష్మణ్, జాంగిర్,ఆదినారాయణ రెడ్డి, బస్వరాజు, శ్యాంబాబు, మల్లప్ప, గంగన్న,విక్కీ,మల్లయ్య, మహిళా నాయకురాలు రజిత, లక్ష్మమ్మ ,నరసమ్మ, సుబ్బమ్మ, వసంత,మేఘమాల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన శ్రీ పట్టాభి రామాంజనేయు స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ శ్రీ పట్టాభి రామాంజనేయు స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఈ నెల 21వ తేదీన ఆలయం వద్ద నిర్వహించనున్న శాంతిమంత్ర పఠనం, ప్రాతఃకాల మండప పూజలు, రాజశ్యామల మాల మంత్రం సహిత మూలమంత్ర హెూమాలు, ఆవాహన హెూమాలు, మహా పూర్ణాహుతి, అవభృద స్నానం, వేద ఆశీర్వచనం కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే ని ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, రాములు నాయక్ పాల్గొన్నారు.




## శ్రీ శ్రీ శ్రీ భౌరంపేట్ ఆశ్రిత వత్సల అయ్యప్పస్వామి దేవాలయం (భౌరంపేట్)లో ఈ రోజు నుండి వచ్చే నెల 25 వరకు నిత్యాన్నదానం

భౌరంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 17 : శ్రీ శ్రీ శ్రీ భౌరంపేట్ ఆశ్రిత వత్సల అయ్యప్పస్వామి దేవాలయం ( భౌరంపేట్ ) అయ్యప్ప స్వామి మలధారణ స్వాములకు ఈ రోజు నుండి వచ్చే నెల 25 వరకు మధ్యాహ్నం 12:30 నుండి నిత్యాన్నదానం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు, ఈ అన్నదానానికి 15116 రూపాయలు విరాళంగా నిర్ణయించడం జరిగింది భక్తులు వారికి తోచిన విధంగా ఆలయ కమిటీ వారికి అందచేయగలరు, నిత్యాన్నదానం చేయ తలచినవారు క్రింది ఫోన్ నంబర్ కు సంప్రదించగలరు 9666851927 శ్రీ శ్రీ శ్రీ ఆశ్రిత వత్సల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ భౌరంపేట్ , దుండిగల్ మున్సిపాలిటీ.



## ఓపి సేవలు సక్రమంగా ప్రజలకు అందించాలని కోరారు: మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రజలందరికీ ఓపి సేవలు అందించాలని డాక్టర్స్ ని కోరారు, లాబ్, బ్లేడ్ టెస్ట్, ఫార్మసీ, ఫాస్టెడ్ కిడ్స్, వైద్యం కోసం కావాల్సిన ఎక్విప్మెంట్స్ అన్ని వైద్యం కోసం వస్తున్న వారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్స్ కి తెలియజేశారు,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ని డాక్టర్ శివప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శివ ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ యశోద, డాక్టర్ వసంతి కుమారి, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు..

# కోతుల"పూరమా" నారాయణపురమా' ఇది..?

**ప్రజలు ఓట్లకు ఎంత ఇస్తారు అడిగారు కానీ కోతుల పరిస్థితి ఏంది అని అడిగారా..?**
**చుట్టం బస్సు దిగితే ఇంటికి పోవాలంటే రాత్రిపూట ఇబ్బంది..?**
**దీనికి కారణం ఓటేసిన ప్రజల ఓటు వేయమని వచ్చిన నాయకుల..?**
**ఇల్లు తాళం వేసి దావతకి పోవాలంటే దొంగల భయం ఉండేది.ఇప్పుడు కోతుల బయమైంది**
**గెలిచిన నాయకుడు ఈ సమస్యని మా గ్రామంలో నెరవేరుస్తాడా..?**
**సంస్థాన్ నారాయణపురం ప్రజల ఆవేదన..?**





గంగపురం సాయి గౌడ్ సంస్థాన్ నారాయణపురం. వార్తమిర్రర్ :కోతుల"పురమా"....? నారాయణపురమ...? అంటూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోతుల బెడలతో ప్రజల నానా ఇబ్బందులను ఎదురుకొంటు ప్రజల ఆవేదనతో మొరపెట్టుకుంటున్నారు. అసలు గ్రామంలో సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామంలో ఉన్నారా లేదా అని ప్రశ్నిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నిక వచ్చిందని సంబరాల్లో 20 రోజులు గడిపారు కానీ ఒక్కరు కూడా మోరీలు లేవు,సిసి రోడ్లు లేవు, ఇండ్లు లేవు మాకు సరిగ్గా అని అడిగారు కానీ, అన్నీ ఉన్న ఇండ్లలోకి జొరబడుతున్న కోతుల గురించి మాత్రం ఏ ఒక్క నాయకులు.ప్రజలు అడగలేకపోయారని విమర్శిస్తున్నారు,సమస్య మాదైనా కానీ గ్రామ సమస్యనే కదా అని మొరపెట్టుకుంటున్నారు. గతంలో కోతుల గురించి గ్రామ సర్పంచి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు కానీ ఇప్పటివరకు దాని వివరణ లేకుండా ఆగిపోవడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. ఇల్లు వదిలి పక్క ఊరికి పోవాలంటే గతంలో దొంగల భయం ఎక్కువ ఉండేది ఇప్పుడు కోతుల భయంతో ఇంటికి పరిమితమై ఇంట్లోనే ఉంటున్నారు కోతుల గురించి మాట్లాడలేని ఓటర్లని ఏమనాలి కోతుల సమస్య తీరుస్తారా లేదా కోతులతో జీవనం సాగిస్తారా అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో స్థానిక చౌరస్తాలో రామాలయం ఆవరణంలో దాదాపు వందల కోతులు జమై. చుట్టాల ఇంటికి పక్క ఊరి వాళ్ళు వస్తే వారి సంచుల్లో ఏముందో అని వెంబడించి వారిని ఇంట్లోకి కూడా చేరుకోలేని పరిస్థితి దాపరించిందని అంటున్నారు. ఇకనైనా గ్రామము నుండైనా కోతులు పట్టించే వాళ్ళని గ్రామ సర్పంచ్ గారైన లేదంటే గ్రామ ప్రజలైన ఎంత ఖర్చు అవుతుందో వాటిపై శ్రద్ధ చూపించి వాటిని పట్టించి అటవీ శాఖకు అప్పగించేలా చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు వారి వాహనాలను వారిని వెంబడించి కూడా అయోమయంలోకి గురిచేశాయి.. గ్రామాలలో ఎవరూ లేని సమయంలో ఇండ్లలోకి దూరి ఉన్న వారిని బెదిరించి మరి ఇబ్బందులకు పాల్పడుతున్నాయి గతంలో టీవీ చానల్స్ సరి చేసే వారిని, ఇల్లు కట్టే వారిని కరిచి ఆసుపత్రుల పాల్ చేసాయి. వాటిని కర్రతో దాబాయించి పంపించాలని చూస్తున్న గీత కార్మికుడి బంగ్లా నుండి కింద పడేసి వెన్నుకు గాయం చేసిన ఘటన, ఇలా గ్రామంలో గృహాలలో వారి వారి పనులు చేసుకుంటున్న వారిపై కూడా దాడికి గురైన సంఘటనలను సమస్తాన్లో చాలా ఉన్నాయి. తెలిసి తెలియని చిన్న పిల్లలు ముసలవ్వలు వాటిని ఏమి అన్నా అవి పోకుండా వారిపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఇకనైనా గెలిచిన నాయకుడు అన్న ఈ సమస్యని పరిష్కరిస్తారని సంస్థాన్ నారాయణపురం మండల గ్రామ ప్రజల ఆవేదనతో వ్యక్తం చేస్తూ వివరణతో ఉన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్





కానుకుంట, వార్త మిర్రర్ నవంబర్ 17 : తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత ఐలమ్మ విగ్రహాన్ని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామపంచాయతీ లో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన మహిళ సాయుధ పోరాట వీరవనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చిట్యాల చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు, సమాజంలో మహిళలు ఇలాంటి ధైర్యశాలూలుగా ప్రస్తుత సమాజాన్ని మార్చడానికి మరో ఐలమ్మగా మహిళలు తయారు కావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ మద్ది వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, సర్పంచ్ నీలమ్మ, ఎంపీటీసీలు జనాభాయి, గోవర్ధన్ గౌడ్, ఉప సర్పంచ్ మురళీ, నాయకులు ప్రతాప్ రెడ్డి, జయశంకర్ గౌడ్, పుట్ట నర్సింగ్, కిష్టాగౌడ్, దయాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బొల్లారం కౌన్సిలర్ సంతోష, శంకర్, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు చిట్కుల్ వెంకటేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కె జీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, రజక మండల అధ్యక్షుడు వీరేశం, జిన్నారం రజక సంగం మండల అధ్యక్షుడు యాదగిరి, రజక సంఘం గ్రామ అధ్యక్షులు శేఖర్, సుధాకర్, నర్సింగ్, అవినాష్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.10.66 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనల్లో ఎమ్మెల్యే కేపి వివేకానంద్

**కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు**
**బీఆర్ఎస్ హయాంలో ఆదర్శవంతంగా కాలనీలు**



సూరారం, వార్త మిర్రర్ నవంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.10.66 కోట్లతో నూతనంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. మొదటగా మార్కండేయ నగర్ లో రూ.83.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. నెహ్రూ నగర్ లో రూ.85.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. హెచ్ఎంటి సొసైటీలో రూ.49.75 లక్షలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.89.45 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. షాపూర్ నగర్ లో రూ.82.00 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. కళావతి నగర్ లో రూ.69.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ నగర్ లో రూ.1.59 కోట్లతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. శివాలయ నగర్ లో రూ.1.36 కోట్లతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం రూ.90.10 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. హనుమాన్ నగర్ లో రూ.75.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మీ నగర్ లో రూ.90.70 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. శ్రీరామ్ నగర్ లో రూ.30 లక్షలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మోతి నగర్ – శ్రీరామ్ నగర్ లో రూ.25.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కోట్ల రూపాయల నిధులను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అనేక సమస్యలను అధిగమిస్తూ, మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని అనేక కాలనీలను తమ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలతో నెంబర్ వన్ నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ ను ముందుంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈఈ శిరీష, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు నాగిల్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాసరావు, మన్నె బాలేశ్, వారాల వినోద్, డాక్టర్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, మధు మోహన్, ఫెరోజ్, ఆమీర్ ఖాన్, ముకుంద్ రావు, దొడ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, లక్ష్మణ్, మునీర్, షేహనాజ్ బేగం, ప్రభుదాస్, నవీన్, జమీల్, అఖిల్, అన్ను, సాజిద్, దశరథ్, ప్రశాంత్, దాస్ మరియు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్ టిడి వ్యాక్సినేషన్

**ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సిద్దాల చిన్న బీరప్ప**

వార్తా మిర్రర్, బాలాపూర్ : జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు టెటనస్ డిఫ్తీరియా వ్యాక్సిన్ ఇచ్చారు . ఈ వ్యాక్సిన్ ని డాక్టర్ శారద ఆధ్వర్యంలో జిల్లెలగుడ ఏఎన్ఎం సునీత విద్యార్థిని విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ కార్పొరేటర్ శ్రీ సిద్దాల బీరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10,16 సంవత్సరాల లోపల పిల్లలకు తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగనిరోధక శక్తిని పెంచే టీకాను తీసుకోవాలని సిద్దాల బీరప్ప సూచించారు . ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకాను తీసుకొని కారణంగా ప్రభుత్వమే పాఠశాలల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు వ్యాక్సినిషన్ చేస్తున్నారన్నారు . అందులో భాగంగానే ఈరోజు లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగూడాలో 10 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు 16 సంవత్సరాల లోపల ఉన్న విద్యార్థిని విద్యార్థులకు టిడి వాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు . ఈ వ్యాక్సినేషన్ తీసుకొని ఎడల పిల్లలలో ధనుర్వాతం, కంఠసరపి వ్యాధులతో బాధపడుతూ మరణాల శాతం కూడా పెరుగుతున్నందున ప్రభుత్వం ప్రభుత్వ మరియు ప్రైవేటు



పాఠశాలల్లో ఈ వ్యాక్సినేషన్ ఇవ్వడానికి ముందడుగు వేసిందని సిద్దాల చిన్న బీరప్ప అన్నారు . ఈ వ్యాక్సినేషన్ తీసుకున్న తర్వాత పిల్లలలో ఇమ్యూనిటీ పవర్ పెరిగి ధనుర్వాతం కంఠసరపి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్లు చెప్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సతీష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038